పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 11 | సంచిక : 40 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | సోమవారం 14 అక్టోబర్ 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇచ్చారు?

- నిబంధనలకు విరుద్ధంగా విప్ పదవిని కట్టబెట్టారని ఆగ్రహం
- పీఏసీ చైర్మన్ విషయంలో కూడా ప్రభుత్వం ఇలాగే వ్యవహరించిందని వ్యాఖ్య
- మహేందర్ రెడ్డిపై అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉందన్న హరీశ్ రావు

హైదరాబాద్ పెన్ పవర్:తమ పార్టీకి చెందిన మహేందర్ రెడ్డికి శాసనమండలి చీఫ్ విప్ పదవిని ఎలా ఇచ్చారు? అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు

వివరాలు 2లో..

శాసనమండలి చీఫ్ విప్ నియామకం రాజ్యాంగబద్ధంగానే జరిగింది

- మహేందర్ రెడ్డికి మండలిలో చీఫ్ విప్ పదవి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న మహేందర్ రెడ్డికి ఎలా ఇస్తారన్న హరీశ్
- రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందంటూ విమర్శలు
- బీఆర్ఎస్ హయాంలో ఏం జరిగిందో అందరికీ తెలుసన్న మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ పెన్ పవర్:బీఆర్ఎస్ కు చెందిన మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇచ్చారంటూ మాజీ మంత్రి హరీశ్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై ధ్వజమెత్తిన సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఇవ్వడం రాజ్యాంగ ఉల్లంఘన కిందికి వస్తుందని మండిపడ్డారు. హరీశ్ రావు వ్యాఖ్యలకు మంత్రి శ్రీధర్ బాబు బదులిచ్చారు. శాసనమండలి చీఫ్ విప్ నియామకం రాజ్యాంగబద్ధంగానే జరిగిందని స్పష్టం

వివరాలు 2లో..

తెలంగాణ ఉద్యమంలో అలయ్ - బలయ్‌దే కీలకపాత్ర

- బండారు దత్తాత్రేయ 'అలయ్ బలయ్'లో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో అలయ్ బలయ్
- రాజకీయాలకు సంబంధం లేకుండా నిర్వహిస్తున్నారని సీఎం ప్రశంస
- ఉద్యమంలో అలయ్ బలయ్ కీలకంగా పని చేసిందని వ్యాఖ్య



హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణ ఉద్యమంలో అలయ్ బలయ్ కీలకంగా పని చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు వేదిక అలయ్ బలయ్ అన్నారు. అలయ్ బలయ్ కార్యక్రమానికి, రాజకీయాలకు సంబంధం లేదన్నారు.

తెలంగాణ సంస్కృతిని నలుదిశలా వ్యాపింపచేయడమే అలయ్ బలయ్ ముఖ్య ఉద్దేశమన్నారు. తెలంగాణ సంస్కృతిని కాపాడేలా బండారు దత్తాత్రేయ కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ సాధనకు అలయ్ బలయ్ స్ఫూర్తిగా నిలిచిందన్నారు. మన రాష్ట్రానికి దసరా అతిపెద్ద పండుగ అని ముఖ్యమంత్రి అన్నారు. దసరా అంటేనే పాలపిట్ట, జమ్మిచెట్టు గుర్తుకు వస్తుందన్నారు. అలాగే అలయ్ బలయ్ అంటే బండారు దత్తాత్రేయ గుర్తుకు వస్తారని ప్రశంసించారు.బండారు దత్తాత్రేయ నుంచి వారసత్వంగా విజయలక్ష్మి కూడా అలయ్ బలయ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, మున్ముందు కూడా ఆమె దీనిని దిగ్విజయంగా నిర్వహిస్తారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. రాజకీయాలకతీతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో గవర్నర్ దత్తాత్రేయ ఆధ్వర్యంలో అలయ్ బలయ్ నిర్వహించారు. అలయ్ బలయ్‌కు బండారు విజయలక్ష్మి చైర్మన్‌గా ఉన్నారు. ఆమె అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డిని దత్తాత్రేయ సన్మానించారు. కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, బీజేపీ నేత లక్ష్మణ్, ఉత్తరాఖండ్, రాజస్థాన్, మేఘాలయ గవర్నర్లు పాల్గొన్నారు.

రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో అగ్రస్థానంలో ఉండాలి

హైదరాబాద్ పెన్ పవర్:నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో అలయ్ బలయ్ కార్యక్రమం జరిగింది. 19 సంవత్సరాలనుంచి దత్తాత్రేయ కుంటుంబం ఈ కార్యక్రమం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ... తాను తెలంగాణ బిడ్డనే నన్నారు. ప్రజలందరూ సోదరభావంతో ఉండాలని దత్తాత్రేయ అన్నారు. తెలంగాణ సంప్రదాయ వంటకాలను ఏర్పాటు చేశారు. పలువురు గవర్నర్లు రావడంతో దేశమంతా హైదరాబాద్ వచ్చినట్లు ఉందన్నారు. 2005 నుంచి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి పథంలో అగ్రస్థానంలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. పలువురు ఎంపీలు హాజరయ్యారు. అతిథులకు విజయలక్ష్మి స్వాగతం పలికారు.

ఆడపిల్ల పుడితే రూ.5 వేలు ఇస్తా... సర్పంచ్ అభ్యర్థి భారీ మేనిఫెస్టో

- యాదాద్రి భువనగిరి జిల్లా మల్కాపూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కొడారి లతా మల్లేశ్
- 14 అంశాలతో మేనిఫెస్టో విడుదల చేసిన లత
- ఎస్సీ, బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని హామీ

వివరాలు 2లో..

హైదరాబాద్ పెన్ పవర్: ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ప్రధాన హామీలతో మేనిఫెస్టో తయారుచేసి విడుదల చేయడం తెలిసిందే. అయితే, పార్టీలకు అతీతంగా జరిగే సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించుకున్న ఓ అభ్యర్థి కూడా మేనిఫెస్టో విడుదల చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన కొడారి లత సర్పంచ్ గా పోటీ

ఎస్సీ వర్గీకరణపై ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు

- ఇటీవల ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కీలక తీర్పు
- సుప్రీం తీర్పు ఎవరికీ అనుకూలం కాదన్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్
- మున్ముందు రిజర్వేషన్లకే ముప్పు వాటిల్లే అవకాశం ఉందని వెల్లడి
- మాలలు ఐక్యంగా ఉండాలని పిలుపు

హైదరాబాద్ పెన్ పవర్:ఎస్సీ వర్గీకరణ అంశంలో తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో, ఆ పార్టీ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎస్సీ వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎవరికీ అనుకూలంగా లేదని అన్నారు. వర్గీకరణపై సుప్రీం వెలువరించిన తీర్పులో అనేక అంశాలు ఉన్నాయని, ఆ తీర్పు పట్ల

వివరాలు 2లో..

ప్రభుత్వం కేటాయించిన ఐదెకరాల భూమిని తిరిగివ్వనున్న ఖర్గే కుటుంబం



హైదరాబాద్ పెన్ పవర్: కర్ణాటక (లో ముడా స్కాం ప్రకంపనలు సృష్టిస్తున్న వేళ.. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కుటుంబం కీలక నిర్ణయం తీసుకుంది. ఖర్గే కుటుంబానికి చెందిన సిద్ధార్థ విహార్ ట్రస్ట్‌కు గతంలో కర్ణాటక ఇండస్ట్రియల్ ఏరియాస్ డెవలప్‌మెంట్ బోర్డ్ (కేఐఏడీబీ) కేటాయించిన ఐదు ఎకరాల భూమిని తిరిగి ఇచ్చేయాలని నిర్ణయించుకున్నట్లుగా సమాచారం.

ప్రస్తుతం మైసూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ముడా) స్కాంపై విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఖర్గే కుటుంబం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.రాహుల్ ఖర్గే నేతృత్వంలోని సిద్ధార్థ విహార్ ట్రస్ట్‌కు గతంలో

వివరాలు 2లో..

గీసుగొండ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత.. పీఎస్‌కు చేరుకున్న మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్ పెన్ పవర్:పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ వర్గీయుల మధ్య తలెత్తిన ఫ్లెక్సీ వివాదం తారాస్థాయికి చేరింది. దసరా పండుగను పురస్కరించుకొని ధర్మారంలో మంత్రి కొండా వర్గీయులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో రేవూరి ఫొటో లేదని ఆయన వర్గీయులు వాటిని చింపివేయడం.. ఫ్లెక్సీని ధ్వంసం చేశారని రేవూరి వర్గీయులపై కొండా అనుచరులు దాడి చేయడంతో ఈ వివాదం మొదలైంది. తమపై దాడి చేశారని రేవూరి వర్గీయులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. గీసుకొండ పోలీసులు ముగ్గురు కొండా అనుచరులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన ఆ ముగ్గురిని విడిచి పెట్టాలని

వివరాలు 2లో..

ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ దారుణ హత్య

హైదరాబాద్ పెన్ పవర్:ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ పై శనివారం (అక్టోబర్ 12, 2024) రాత్రి దుండగులు జరిపిన కాల్పులు కలకలం రేపాయి.దుండగులు సిద్ధిఖీ ఉదరభాగంలో మూడు రౌండ్ల కాల్పులు జరిపినట్లు తెలుస్తోంది. వెంటనే ముంబైలోని లీలావతి ఆస్పత్రికి

వివరాలు 2లో..

తెలంగాణలో రాబోయే మూడు రోజులు తేలికపాటి వర్షాలు

హైదరాబాద్ పెన్ పవర్: :తెలంగాణలో రాబోయే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి

వివరాలు 2లో..

బాబా సిద్ధిఖీని చంపింది మేమే... లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటన

- మహారాష్ట్రలో తీవ్ర సంచలనం
- మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ దారుణ హత్య
- ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు... పరారీలో మరొకరు
- బాబా సిద్ధిఖీ... సల్మాన్ ఖాన్ సన్నిహితుడిగా గుర్తింపు
- సల్మాన్ ను ఎప్పటినుంచో టార్గెట్ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్

వివరాలు 2లో..

హైదరాబాద్ పెన్ పవర్:మహారాష్ట్ర మాజీ మంత్రి, ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీ హత్య తీవ్ర సంచలనం సృష్టించింది. దుండగులు 9 ఎంఎం పిస్టళ్లతో కాల్పులు జరపడంతో బాబా సిద్ధిఖీ కుప్పకూలిపోయారు. కాగా, బాబా సిద్ధిఖీని చంపింది తామేనంటూ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటించుకుంది. సిద్ధిఖీ హత్య కేసులో పోలీసులు ఇప్పటివరకు ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. సిద్ధిఖీని అంతమొందించేందుకు నిందితులు నెల రోజులుగా రెక్కీ చేసినట్టు పోలీసులు గుర్తించారు. సిద్ధిఖీ హత్య కోసం నిందితులు ఒక్కొక్కరిక

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డికి చీఫ్ విప్ పదవి ఎలా ఇచ్చారు?

- మొదటి పేజి తరువాయి

ప్రశ్నించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... మహేందర్ రెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా ఉన్నారని, నిబంధనలకు విరుద్ధంగా ఆయనకు విప్ పదవిని కట్టబెట్టడమేమిటని నిలదీశారు.రాష్ట్రంలో రాజ్యాంగ ఉల్లంఘన జరుగుతోందని చెప్పేందుకు ఇదే ఉదాహరణ అన్నారు. పీఏసీ చైర్మన్ విషయంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే వ్యవహరించిందని మండిపడ్డారు.

మహేందర్ రెడ్డిపై ఇప్పటికే అనర్హత పిటిషన్ పెండింగ్‌లో ఉందని వెల్లడించారు. మండలి చీఫ్ విప్‌గా ఆయనను నియమిస్తూ చైర్మన్ ఇచ్చిన

బులెటిన్ తమ అనర్హత పిటిషన్‌కు మరింత బలం చేకూర్చిందన్నారు. అనర్హత పిటిషన్‌లో దీనిని సాక్ష్యంగా చేరుస్తామని వెల్లడించారు.ఆగస్ట్ 15న, సెప్టెంబర్ 17న ఎమ్మెల్సీ హోదాలోనే మహేందర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారన్నారు. మార్చి 15 నుంచి ప్రభుత్వ విప్ అని బులెటిన్ ఇచ్చారని వెల్లడించారు. దీనికి సంబంధించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తాము లేఖ రాస్తామని, రాష్ట్ర గవర్నర్‌తో పాటు డీవోపీటీకి కూడా లేఖ రాస్తామన్నారు. గవర్నర్‌ను అధికార పార్టీ తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు.

శాసనమండలి చీఫ్ విప్ నియామకం రాజ్యాంగబద్ధంగానే జరిగింది

- మొదటి పేజి తరువాయి

చేశారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించిన మీదటే శాసనమండలి చైర్మన్, అసెంబ్లీ స్పీకర్ నిర్ణయాలు తీసుకుంటారని శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. హరీశ్ రావు ప్రతి అంశాన్ని రాజకీయం చేయాలనుకుంటే కుదరదని స్పష్టం చేశారు. హరీశ్ రావు గతంలో శాసనసభా వ్యవహారాల మంత్రిగా ఉన్నారు, కాంగ్రెస్ కు చెందిన 12 మంది ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిగా బీఆర్ఎస్ లో చేర్చుకున్నారు... అప్పుడు జరిగిన సంగతులు ఆయనకు గుర్తు లేవా? అప్పుడు రాజ్యాంగ ఉల్లంఘన జరిగినట్టు అనిపించలేదా? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు.

ఇక అరెకపూడి గాంధీకి పీఏసీ చైర్మన్ పదవి ఇవ్వడాన్ని కూడా మంత్రి శ్రీధర్ బాబు సమర్థించుకున్నారు. నిబంధనలను అనుసరించి, సంప్రదాయం ప్రకారమే విపక్ష సభ్యుడికి పీఏసీ చైర్మన్ పదవి ఇచ్చామని స్పష్టం చేశారు.

ప్రభుత్వం కేటాయించిన ఐదెకరాల భూమిని తిరిగివ్వనున్న ఖర్గే కుటుంబం

- మొదటి పేజి తరువాయి

కర్ణాటక ప్రభుత్వం బగలూరులోని హైటెక్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ పార్క్ హార్డ్‌వేర్ సెక్టార్‌లో ఐదుకరాల భూమిని మంజూరు చేయడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండించాయి. ప్రభుత్వం అధికార దుర్వినియోగం చేస్తోందని భాజపా నేత అమిత్ మాలవీయ విమర్శించారు.కర్ణాటక ప్రభుత్వం ఐదెకరాల భూమిని సిద్ధార్థ విహార్ ట్రస్టుకు కేటాయించింది. ట్రస్ట్‌లో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే, ఆయన అల్లుడు రాధాకృష్ణ, కుమారుడు రాహుల్ ఖర్గే మొదలైన వారు ట్రస్టీలుగా ఉన్నారు. అయితే ఈ స్థలం కేటాయింపులో అవకతవకలు, అవినీతి జరిగిందని ఆరోపిస్తూ దినేష్ కల్లహల్లి అనే వ్యక్తి కర్ణాటక గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్‌కు అధికారికంగా ఫిర్యాదు చేశారు. కాగా ఈ విషయంపై కర్ణాటక పరిశ్రమల

శాఖ మంత్రి ఎంబీ పాటిల్ మాట్లాడుతూ రాహుల్ ఖర్గే దరఖాస్తు ప్రకారం అర్హతలు పరీక్షించిన తరువాతే మెరిట్ ఆధారంగా భూమి కేటాయించినట్లు పేర్కొన్నారు.కొంత కాలంగా కర్ణాటక రాజకీయాల్లో ముడా స్కామ్ కలకలం రేపుతోంది. ఈ వ్యవహారంలో చిక్కుకున్న ముఖ్యమంత్రి సిద్ధరామయ్య పై తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మనీలాండరింగ్ కేసు) నమోదు చేసిన విషయం తెలిసిందే.

ఆడపిల్ల పుడితే రూ.5 వేలు ఇస్తా... సర్పంచ్ అభ్యర్థి భారీ మేనిఫెస్టో

- మొదటి పేజి తరువాయి

చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి ఏంచేస్తాననే వివరాలతో ఓ భారీ మేనిఫెస్టో తయారుచేసి తాజాగా గ్రామ సభలో విడుదల చేశారు. పార్టీలకు తీతంగా తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానంటూ 14 అంశాలతో కూడిన మేనిఫెస్టో పోస్టర్ ను గ్రామస్థులకు పంచారు.గ్రామపంచాయతీలో మంచినీటి ఫిల్టర్, గ్రామంలో ఎవరైనా మరణిస్తే అంత్యక్రియల కోసం వైకుంఠ రథం, ఫ్రీజర్ సదుపాయం కల్పించడంతో పాటు కుటుంబానికి 20,000 ఆర్థిక సాయం అందిస్తానని చెప్పారు. దీంతోపాటు వాటర్ ట్యాంకర్, ఇంటి పన్ను మాఫీ, ఆడపిల్ల జన్మిస్తే రూ.5000 సహాయం, ఆడపడుచులకు పెళ్లి కానుక, ఒంటరి మహిళలు, వృద్ధులకు నివాస వసతి గృహం, ఎస్సీ, బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మిస్తానని కొడారి లత హామీ ఇచ్చారు.

నిరుద్యోగ ఆడపడుచులకు టైలరింగ్ శిక్షణ కేంద్రం, స్కూల్ పిల్లలకు నోట్ బుక్స్, చేపల పెంపకం విషయంలో ముదిరాజ్ లకు చెరువులపై పూర్తి అధికారం కోసం కృషి, గ్రామంలో గ్రామ దేవతల గుడి నిర్మాణం, అండర్ డ్రైనేజ్, సీసీ రోడ్లు, బస్తీ దవఖాన, గ్రంథాలయం తదితర సదుపాయాలు కల్పిస్తానని కొడారి లత తన మేనిఫెస్టోలో పేర్కొన్నారు.

మెగాస్టార్ మంచి మనసు.. ముఖ్యమంత్రి సహాయ నిధికి కోటి విరాళం

- మొదటి పేజి తరువాయి

తనవంతుగా ఒక్కొక్కరూ రూ.50లక్షలు ముఖ్యమంత్రి సహాయనిధికి విరాళంగా ప్రకటించారు. దీంతో బుధవారం (అక్టోబర్ 12) చిరంజీవి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబబు నాయుడుని హైదరాబాద్ లో కలిసి రూ.50లక్షల విరాళం చెక్కుని అందించారు. అలాగే ఈ సందర్భంగా రామ్ చరణ్ తేజ్ ప్రకటించిన రూ.50లక్షల విరాళం చెక్కుని కూడా అందజేశారు. దీంతో నారా చంద్రబాబు నాయుడు మెగాస్టార్ చిరంజీవిని అభినందించారు. విపత్కర సమయంలో సినీ ప్రముఖులు ముందుకొచ్చి సహాయం అందించడం అభినందనీయమని ప్రశంసించారు.

ఈ విషయం ఇలా ఉండగా మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం తెలుగులో విశ్వంభర చిత్రంలో హీరోగా నటిస్తున్నాడు. ఈ చిత్రంలో మెగాస్టార్ సరసన త్రిష కృష్ణన్ హీరోయిన్ గా నటిస్తోంది. సోషియో ఫాంటసీ బ్యాక్ డ్రాప్ లో బింబిసార మూవీ ఫేమ్ డైరెక్టర్ మల్లిడి వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే ఈ చిత్ర టీజర్ విడుదల కాగా మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే విశ్వంభర చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల కావాల్సి ఉండగా అనుకోని కారణాలవల్ల సమ్మర్ కి రిలీజ్ వాయిదా పడింది.

టీడీపీ కార్యాలయంలో ప్రజావేదిక...

పెన్ పవర్ డెస్క్:ఏపీ సీఎం, టీడీపీ అధినేత నారా చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు వెల్లడించారు. ఈ మేరకు పత్రికా ప్రకటనను విడుదల చేశారు.

15-10-2024 (మంగళవారం) నుండి ప్రజావేదిక కార్యక్రమంలో మంత్రులు, పార్టీ నాయకులు పాల్గొంటారని వెల్లడించారు. పార్టీ శ్రేణులకు వారు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజల వద్ద నుండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. 14-10-2024 (సోమవారం) 'పల్లె పండుగ' కార్యక్రమం నిర్వహిస్తారని, ఈ నేపథ్యంలో ఆ రోజు ఎలాంటి గ్రీవెన్స్ ఉండదని స్పష్టం చేశారు.

ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రులు, నాయకుల షెడ్యూల్:

15.10.2024: మంత్రి కొల్లు రవీంద్ర, టీడీపీ పార్లమెంట్ పార్టీ ప్రెసిడెంట్ గన్ని వీరాంజనేయులు.

16.10.2024: ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహార్.

17.10.2024: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య.

18.10.2024: మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్.

19.10.2024: రాష్ట్ర మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్

21.10.2024: మంత్రి కొలుసు పార్థసారథి, టీడీపీ ప్రధాన కార్యదర్శి వైకుంఠం ప్రభాకర్ చౌదరి.

22.10.2024: మంత్రి ఎస్.సవిత, టీడీపీ పార్లమెంటరీ పార్టీ ప్రెసిడెంట్ నెట్టెం రఘురాం.

23.10.2024: మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు.

24.10.2024: మంత్రి టీజీ భరత్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ.

25.10.2024: మంత్రి గొట్టిపాటి రవికుమార్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్

26.10.2024: మంత్రి అనగాని సత్యప్రసాద్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రావు యాదవ్

28.10.2024: మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి, టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి.

29.10.2024: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఏపీహెచ్‌సీ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు.

30.10.2024: మంత్రి నిమ్మల రామానాయుడు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి.

31.10.2024: మంత్రి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి కంభంపాటి రామ్మోహన్ రావు.

గీసుగొండ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత.. పీఎస్‌కు చేరుకున్న మంత్రి కొండా సురేఖ

- మొదటి పేజి తరువాయి

కొండా అనుచరులు ఆదివారం ధర్మారం వద్ద వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ఎమ్మెల్యే రేవూరి అక్రమంగా కేసులు పెట్టించి తమను వేధిస్తున్నారని వారు ఆరోపించారు.ఈ విషయం తెలుసుకున్న మంత్రి కొండా సురేఖ గీసుగొండ పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. కార్యకర్తల వివాదంపై సీఐని అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంత్రి కొండా సురేఖ పోలీస్ స్టేషన్ కు విచ్చేశారని తెలుసుకున్న కొండా అనుచరులు భారీగా అక్కడికి చేరుకున్నారు. దాంతో, అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఎస్సీ వర్గీకరణపై ఎమ్మెల్యే వివేక్

వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు

- మొదటి పేజి తరువాయి

పలు అభ్యంతరాలు కూడా వ్యక్తమయ్యాయని తెలిపారు.

ముమ్మందు రిజర్వేషన్లకే ముప్పు వాటిల్లే పరిస్థితులు ఉన్నాయని, మాల సామాజిక వర్గంలో ఉన్న అన్ని సంఘాలు ఐక్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మాలలు అందరూ కలిసి ఉన్నప్పుడే ఏదైనా సాధించే వీలుంటుందని వివేక్ అభిప్రాయపడ్డారు. ఇవాళ ఆదిలాబాద్ లో నిర్వహించిన మాలల ఆత్మీయ సమ్మేళనంలో వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగానే ఆయన పైవ్యాఖ్యలు చేశారు.

బాబా సిద్ధిఖీని చంపింది మేమే... లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రకటన

- మొదటి పేజి తరువాయి

రూ.50 వేలు అడ్వాన్స్ ఇచ్చినట్టు వెల్లడైంది. వీరికి లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ఆయుధాలు అందించినట్టు తెలిసింది. హత్యకు గురైన బాబా సిద్ధిఖీ బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ కు సన్నిహితుడిగా గుర్తింపు పొందారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ సల్మాన్ ఖాన్ ను ఎప్పటినుంచో టార్గెట్ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన సన్నిహితుడినే హత్య చేసిన నేపథ్యంలో, సల్మాన్ ఖాన్ భద్రతపై ఆందోళన నెలకొంది. దాంతో, ముంబయిలోని సల్మాన్ నివాసం వద్ద భద్రత పెంచారు.

తెలంగాణలో రాబోయే మూడు

రోజులు తేలికపాటి వర్షాలు

- మొదటి పేజి తరువాయి

నుండి మోస్తరు వర్షాలు కురవచ్చని అంచనా వేసింది.

ప్రధానంగా ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనమకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

నేడు దక్షిణ బంగాళాఖాతంలో

అల్పపీడనం...

- మొదటి పేజి తరువాయి

ఐఏండీ పేర్కొంది. దీని ప్రభావంతో విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపింది. ముఖ్యంగా, ఏపీ దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో ఈ నెల 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఏండీ వివరించింది. ఈ నెల 17న ఉత్తరాంధ్ర, యానాంలో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.

ఎన్సీపీ నేత, మాజీ మంత్రి బాబా సిద్ధిఖీ దారుణ హత్య

- మొదటి పేజి తరువాయి

తరలించగా... చికిత్స పొందుతూ కన్నుమూశారు బాబా సిద్ధిఖీ. ముగ్గురు దుండగులు కాల్పులు జరిపినట్లు గుర్తించిన పోలీసులు ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు.బాబా సిద్ధిఖీ 50ఏళ్ళ పాటు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు.. ఆ తర్వాత కొన్ని నెలల కిందట ఎన్సీపీలో చేరారు.కాగా... లీలావతి హాస్పిటల్ విడుదల చేసిన అధికారిక ప్రకటనలో బాబా సిద్ధిఖీ మృతి చెందినట్లు ధృవీకరించింది. మహారాష్ట్రలో కలకలం రేపిన ఈ ఘటన ముంబై రాజకీయ వర్గాలను దిగ్భ్రాంతికి గురిచేసింది.సిద్ధిఖీ పై దాడితో ముంబైలోని రాజకీయ ప్రముఖులలో భద్రతపై ఆందోళన కలిగించింది. రాజకీయ హింస, సమాజంపై దాని ప్రభావంపై చర్చలకు దారితీసింది ఈ కాల్పుల ఘటన .త్వరలోనే మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఘటన రాజకీయంగా చర్చనీయాంశం అయ్యింది.

ఎడిటర్ వ్యూ

ఏపీ ప్రభుత్వానికి వద్దంటే డబ్బు.. ఖజానా ఫుల్లు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన మద్యం విధానాన్ని అమలు చేస్తుంది. నేడు మద్యం దుకాణాలకు సంబంధించి లాటరీలను తీయనుంది. ఎవరికి ఏ షాపు దక్కుతుందో నేడు సాయంత్రానికి క్లారిటీ రానుంది. ఈనెల 16వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ లో మద్యం దుకాణాలన్నీ తెరుచుకోనున్నాయి. ఏ ప్రభుత్వానికి అయినా ప్రధాన ఆదాయ వనరు మద్యం ద్వారానే వస్తుంది. సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నా, అభివృద్ధి పనులను నిర్వహించాలన్నా మద్యం పాలసీ ఒక్కటే ఏకైక మార్గం. ఇది అన్ని రాష్ట్రాలకు వర్తిస్తుంది. ఏపీలో కొత్తగా ఏర్పాటయిన గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానాన్ని కాదని కొత్త పాలసీని అమలులోకి తెచ్చింది.

ఎప్పటి మాదిరిగానే పాత తరహాలో మద్యం దుకాణాలను ప్రయివేటు వ్యక్తుల చేతులకు అప్పగించింది. అయితే 99 రూపాయలకే క్వార్టర్ మద్యం బాటిల్ ను విక్రయించే విధంగా నిబంధనలను పెట్టింది. నాణ్యమైన బ్రాండ్లన్నీ అందుబాటులోకి తీసుకు వచ్చింది. గతంలో కొన్ని బ్రాండ్లు మాత్రమే మందుబాబులకు సర్కార్ లిక్కర్ షాపుల్లో అందుబాటులో ఉండేది. అయితే ఇప్పుడు ధర చెల్లించి మంచి బ్రాండ్ల మద్యాన్ని కొనుగోలు చేయవచ్చు. నాణ్యమైన మద్యాన్ని తాము అధికారంలోకి వచ్చాక తెస్తామన్న హామీని చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారు. మరో మూడు రోజుల్లో మద్యం దుకాణాలు తెరుచుకోనున్నాయి. %ూశ్రీంశీ =ఘుఽ - జష్ట్రుఅఽతీఖుఎఖుఎబ% : చంద్రబాబు సూపర్ గుడ్ న్యూస్.. ఐదు లక్షల రూపాయల వరకూ ఫీజు చెల్లించి... అయితే మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకోవడానికి ఫీజు నిర్ణయించారు. జనాభాను బట్టి రెండు లక్షల నుంచి యాభై లక్షల రూపాయల వరకూ లైటసెన్స్ ఫీజులను పెట్టింది. మొత్తం 3,396 మద్యం దుకాణాలకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఎవరు ఎన్ని దరఖాస్తులైనా, ఎన్ని దుకాణాలకైనా చేసుకోవచ్చని తెలిపింది. దీంతో తొలినాళ్లలో కొంత సిండికేట్ అయినట్లు కనిపించినా తర్వాత మద్యం దుకాణాల కోసం వ్యాపారులు ఎగబడ్డారు. దీంతో ప్రభుత్వ ఖజానాకు కూడా భారీగా ఆదాయం వచ్చిపడింది. ఒకసారి చెల్లించిన ఫీజు తిరిగి ఇక చెల్లించరన్న నిబంధన ఉండటంతో దరఖాస్తుల సంఖ్యను బట్టి లైటసెన్స్ ఫీజుల ద్వారా ఆదాయం లభిస్తుందని అంచనా వేసింది. %ూశ్రీంశీ =ఘుఽ - ఽఱతీబఖుశ్రీఖ% : బ్రహ్మోత్సవాలకు తిరుమల శ్రీవారి ఆదాయం ఎంతంటే? దరఖాస్తు ఫీజు ద్వారా... మొత్తం ఆంధ్రప్రదేశ్ లోని 3,396 మద్యం దుకాణాలకు 89,992 దరఖాస్తులు ఎక్సైజ్ శాఖకు అందాయి. దీని ద్వారా ప్రభుత్వ ఖజనాకు 1,800 కోట్ల రూపాయల ఆదాయం లభించింది. దరఖాస్తుల ద్వారా పదిహేను వందల నుంచి పదహారు వందల కోట్ల రూపాయలు వస్తాయని ప్రభుత్వం అంచనాలను అధిగమించి ఆదాయం రావడంతో ప్రభుత్వ వర్గాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా ఏలూరు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అత్యధిక దరఖాస్తులు వచ్చాయి. మ్యాన్యువల్ పద్ధతిలో రేపు డ్రా తీయనున్నారు. డ్రాలో దుకాణం దక్కించుకున్న వ్యాపారులు ఇరవై నాలుగు గంటల్లోగా లైసెన్స్ ఫీజు చెల్లించాల్సిఉంటుంది. అత్యధికంగా ఎన్టీఆర్ జిల్లాలో 113 దుకాణాలకు 5,823 దరఖాస్తులు అందాయని ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.

విజయదశమి పర్వదినం రైతు సోదరుల, ప్రజల జీవితాల్లో సంతోషాన్ని నింపుతుంది

● రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: విజయదశమి, దసరా పర్వదినం తెలంగాణ రాష్ట్ర ప్రజల, రైతు సోదరుల జీవితాల్లో సంతోషాన్ని నింపుతుందని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దసరా సందర్భంగా శనివారం కొత్వాల పాల్వంచ మండలం పరిధిలోని జగన్నాధపురం పెద్దమ్మతల్లి , సూరారం నర్సమ్మతల్లి , పాత పాల్వంచ లోని మైసమ్మతల్లి దేవాలయాల్లో పూజలు జరిపారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా విజయదశమి నిలుస్తుందన్నారు. గత 9 రోజులుగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు జరుపుకొని, దసరా పండుగ రోజు ప్రజలందరూ తమ కుటుంబసభ్యులతో ఆనందంగా, ప్రశాంతంగా గడపాలని అమ్మవారిని వేడుకున్నానని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, బానోత్ బాలాజీ, గంధం నర్సింహారావు, కామచారి, చౌగాని పాపారావు, జామ్లా, శంకర్, భావ్ సింగ్, జక్కుల, మసనం శరత్, వంగా రమేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం...

● గతంలో గంజాయి కేసులో నిందితుడిగా ఉన్న కానిస్టేబుల్ సూసైడ్ .....

● పురుగుమందు తాగి ఆత్మహత్య కు సిద్ధమైన కానిస్టేబుల్....

● సూసైడ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ ....పలువురు ఎస్సైలు పేర్లు సూసైడ్ వీడియోలో వెల్లడి చేసిన కానిస్టేబుల్....

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో గంజాయికి సంబంధించిన కేసులో తనను అన్యాయంగా ఇరికించారని ఆరోపణలు చేస్తూ సూసైడ్ వీడియో రిలీజ్ చేసిన కానిస్టేబుల్....

బూర్గంపహాడ్ లో బడాబాబులు హస్తం...

గంజాయి రవాణా లో ఉన్నట్లుగా వీడియోలో వివరాలు వెల్లడి...

హాట్ టాపిక్ గా కొనసాగుతున్న కానిస్టేబుల్ సూసైడ్ వీడియో

పలువురు బిఆర్ఎస్ నాయకులు, పోలీసు వారు అండదండలతో గంజాయి దందా సాగినట్లు... తనను అన్యాయంగా ఇరికిచ్చినట్లు వీడియోలో వెల్లడి చేసిన కానిస్టేబుల్.... విషమంగా ఉన్న కానిస్టేబుల్ పరిస్థితి... మెరుగైన వైద్యానికి తరలించినట్లు సమాచారం....

చేగుంటలో చికెన్ సెంటర్ ను ప్రారంభించిన సంద్రుగు శ్రీకాంత్

చేగుంట పెన్ పవర్ అక్టోబర్ 13: చేగుంట మండల కేంద్రంలో శనివారం 12.10.2024 నాడు పుల్లబోయిన శ్రీనివాస్ సుగుణ వారి చికెన్ సెంటర్ ను ప్రారంభించిన ముఖ్య అతిథి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సంద్రుగు శ్రీకాంత్, ఈ కార్యక్రమంలో సంద్రుగు రాజు, మల్లె సురేష్,పుల్లబోయిన బాలరాజు ,విష్ణు , తమ్మలి సాయికుమార్ , తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: గతంలో గంజాయి కేసులో నిందితుడిగా ఉన్న కానిస్టేబుల్ సూసైడ్. పురుగుమందు తాగి ఆత్మహత్య కు సిద్ధమైన కానిస్టేబుల్. సూసైడ్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ , పలువురు ఎస్సైలు పేర్లు సూసైడ్ వీడియోలో వెల్లడి చేసిన కానిస్టేబుల్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లో గంజాయి కి సంబంధించిన కేసులో తనను అన్యాయంగా ఇరికించారని ఆరోపణలు చేస్తూ సూసైడ్ వీడియో రిలీజ్ చేసిన కానిస్టేబుల్....

బూర్గంపహాడ్ లో బడాబాబులు హస్తం. గంజాయి రవాణా లో ఉన్నట్లుగా వీడియోలో వివరాలు వెల్లడి...

హాట్ టాపిక్ గా కొనసాగుతున్న కానిస్టేబుల్ సూసైడ్ వీడియో, పలువురు బిఆర్ఎస్ నాయకులు, పోలీసు వారు అండదండలతో గంజాయి దందా సాగినట్లు... తనను అన్యాయంగా ఇరికిచ్చినట్లు వీడియోలో వెల్లడి చేసిన కానిస్టేబుల్. విషమంగా ఉన్న కానిస్టేబుల్ పరిస్థితి. మెరుగైన వైద్యానికి తరలించినట్లు సమాచారం తదుపరి వివరాలు తెలియాల్సి ఉంది.

ప్రత్యేక ప్రోత్సాహక బోనస్ అందరికీ చెల్లించాలి.

● ఐ ఎఫ్ టి యు నాయకులు మంగీలాల్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పెన్ పవర్ అక్టోబర్ 13: సింగరేణి ప్రత్యేక హెూత్సాహక బోనస్ అందరికీ చెల్లించేలా చర్యలు చేపట్టాలని ఐ.ఎఫ్.టి.యు మణుగూరు ఏరియా అధ్యక్షులు ఆంగోత్ మంగీలాల్ కోరారు. ఆదివారం మధ్యాహ్నం మణుగూరు దుర్గా ఇన్ ఫ్రా మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ (డి ఐ ఎం పి ఎల్ ఈ) కంపెనీలో జరిగిన ఓబి వర్కర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2023 – 24 సింగరేణి వార్షిక లాభాల వాటా చెల్లింపులో కాంట్రాక్ట్ కార్మికులతో పాటు పాటు ఓపెన్ కాస్ట్ గనులలో మట్టి వెలికితీత పనులలో తమ సేవలను అందిస్తూ సింగరేణి బొగ్గు ఉత్పత్తి లక్షల సాధనలో తమ వంతు సహకారాన్ని అందిస్తున్న ఓబి వర్కర్లకు కూడా ప్రత్యేక ప్రోత్సాహక బోనస్ చెల్లించాలని కార్మిక సంఘాల విజ్ఞప్తుల మేరకు ఓబి వర్కర్లకు కూడా ఐదువేల రూపాయలు బోనస్ చెల్లించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఏదైనా కారణాలతో ఐదు వేల రూపాయలు బోనస్ అందుకోని వారు ఇంకా ఎవరైనా ఉంటే వారికి కూడా త్వరగా వెంటనే చెల్లించేలా ఓబి యాజమాన్యాలు, సింగరేణి యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ఉత్పత్తి ప్రక్రియలో భారీ యంత్రాలు నడుపుతున్న ఆపరేటర్లు డ్రైవర్లు, ఇతర కార్మికులు రక్షణ సూత్రాలు మరువద్దని ఆయన కోరారు. అందరూ విజయదశమి దసరా శుభాకాంక్షలు పరస్పరం ఒకరి కొకరు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు ఓ బి వర్కర్లు జి శ్రీధర్, శేఖర్, సతీష్, నాగరాజు, కార్తీక్, ప్రవీణ్, కే రాజు, రమణ, శ్రీనివాస్ రెడ్డి,పవన్, సాజుద్దీన్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పతకం సాధించిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశి అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో అక్టోబర్ 4 వ తారీఖు నుండి 13 వరకు జరిగిన కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకం సాధించిన. ఈ పోటీల లో పాల్గొని మొత్తం 677.5 కేజీల బరువు ఎత్తడం జరిగింది. స్ట్రాంగెస్ట్ మాన్ అఫ్ వరల్డ్ మెరిట్ సర్టిఫికెట్ ను కూడా ఇవ్వడం జరిగింది. బెంచ్ ప్రెస్, డెడ్ లిఫ్ట్, స్క్వాట్ విభాగాలలో లో మూడు బంగారు పతకాలు తో పాటుగా, పవర్ లిఫ్టింగ్ లో ఉత్తమ ప్రతభ కనపరిచి నందుకు నాలుగో బంగారు పతకం సాధించడం జరిగింది.ఈ మోడెం వంశి అనే గిరిజన క్రీడాకారుడు గతంలో కూడా యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని ఇండియాకు బంగారు పతకాలు తీసుకున్నాడు. ఈ బంగారు పతకాలు సాధించిన మోడెం వంశీని రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, ఉపాధ్యక్షుడు వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు, పట్టణ ప్రముఖులు, పలు క్రీడా సంఘాలు, రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, మరియు పట్టణ ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి మోడెం వంశీని అభినందించారు.

పొదెం వీరయ్యకి శబరి స్మృతి యాత్ర ఆహ్వాన పత్రిక అందజేత.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: ,భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 17న భద్రాచలం రామాలయంలో నిర్వహించనున్న శబరి స్మృతి యాత్ర వేడుకకు హాజరు కావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య కి రామాలయం ఈవో రమాదేవి ఇందుకు సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆదివారం పొదెం నివాస గృహంలో అందజేశారు. ఈ సందర్భంగా ఈవో... శబరి స్మృతి యాత్ర నిర్వహణకు సంబంధించిన వివరాలను చైర్మన్ కి తెలిపారు. రామాలయం నిర్వహణ గురించి చైర్మన్ పొదెం వీరయ్య. ఈ సందర్భంగా ఈవో ను అడిగి తెలుసుకున్నారు. ఆలయ భూములకు సంబంధించి కూడా ఆరా తీశారు. ఈ సందర్భంగా చైర్మన్ పొదెం వీరయ్య రామాలయం ఈవో తో మాట్లాడుతూ భద్రాచలం ఎంతో చారిత్రక నేపథ్యం గల పుణ్యక్షేత్రమని ఇక్కడికి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం భద్రాచలాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేస్తుందని, ఆ దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలిపారు. త్వరలోనే కార్యరూపం దాలుస్తుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో రామాలయం ఈ ఈ శ్రీనివాసరాజు, సూపరిండెంట్ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

అంబరంటుకున్న దసరా సంబరాలు.

● ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: దసరా ఉత్సవాల వేడుకల సందర్భంగా మణుగూరు ఏరియా పీ వీ కాలనీ, భద్రాద్రి స్టేడియం లో మణుగూరు ఏరియా ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ వారి సౌజన్యంతో శనివారం రాత్రి దసరా మహోత్సవం అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడింది.

ఈ వేడుకల్లో భాగంగా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ , సుమతి రామచందర్ దంపతులు ముందుగా వేంకటేశ్వర ఆలయ ప్రాంగణంలో శమి పూజలో పాల్గొన్నారు. అనంతరం భద్రాద్రి స్టేడియంలో జరిగిన ప్రధాన వేడుకల్లో పాల్గొని ముందుగా ఏరియా సింగరేణి ముస్లిం ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎస్ ఎం ఈ డబ్ల్యూ ఏ) వారు ఏర్పాటు చేసిన ఉచిత టీ, బిస్కట్ స్టాల్ ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ ప్రసంగిస్తూ. విజయదశమి వేడుకలు ఇంత ఘనంగా జరిగేందుకు సింగరేణి సంస్థతో పాటు చేయి చేయి కలిపి ఈ కార్యక్రమము ఇంత భారీ ఎత్తున నిర్వహించటానికి ప్రతి ఉద్యోగి తమ వేతనముల నుండి రూ.200/- నిధులు సమకూర్చిన మణుగూరు ఏరియా ఉద్యోగులకు, మణుగూరు ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ వారికి ఈ సందర్భంగా నా అభినందనలు.

గౌరవనీయులైన చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం నాయక్, దిశానిర్దేశకత్వం లో మన సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో విద్యుత్ ఉత్పాదక రంగంలో దినదినాభివృద్ధి చెందుతూ ప్రభుత్వ పారిశ్రామిక రంగంలో అగ్ర భాగాన కొనసాగడం మనందరికీ ఎంతో గర్వకారణం.అనంతరం అంతర్జాతీయ శాస్త్రీయ నృత్య కళాకారిని డా. సీతా ప్రసాద్ బృందంచే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, జబర్దస్త్ బృందం శాంతి కుమార్, గడ్డం నవీన్, వినోద్ బృందంచే కుడుబ్బించే నవ్వులు, మానస ఆచార్య మరియు కిరణ్ చే పాడిన సినీ పాటలు, ఇతర రాష్ట్ర స్థాయి కళాకారులచే, స్థానిక కళాకారులు ప్రదర్శించిన నృత్య కళా ప్రదర్శనలు ఆహుతాలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో ప్రధాన ఘట్టమైన బాణాసంచా విన్యాసాలు మరియు రామ లీలా (రావణ దహనం) కార్యక్రమం వేలాదిగా తరలి వచ్చిన సింగరేణియులను, వారి కుటుంబ సభ్యులను మరియు పురజనులను సంభ్రమాశ్చర్యాలకు గురి చేశాయి.

ఈ కార్యక్రమంలో ఏజిఎం (సివిల్) డి వెంకటేశ్వర్లు , డియస్పి రవీందర్ రెడ్డి, ఎం ఆర్ ఓ రాఘవ రెడ్డి , ప్రాజెక్టు అధికారి ఎం ఎన్ జి ఓ సి శ్రీనివాస చారి, ఏరియా ఇంజినీర్ ఆర్ శ్రీనివాస్, ఏరియా సెక్టి అధికారి వెంకట్ రమణారావు, ఏజెంట్ (కొండాపురం) వీరభద్ర రావు , డిజియం (పర్సనల్) యస్ రమేష్, డిజీయం (కె సి హెచ్ పి) మధన్ నాయక్ ,ఏ ఐ టి యు సి బ్రాంచ్ సెక్రటరి వై రాంగోపాల్ , ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ వి. కృష్ణం రాజు , పి వి జి కె ఎస్ నాయకులు నాగెల్లి వెంకటేశ్వర్లు, సి ఐ టి యు నాయకులు వెంకట్ రత్నం, డి వై పి ఎం పి.బి. అవినాష్ , సీనియర్ పర్సనల్ అధికారి సింగు శ్రీనివాస్, వి రామేశ్వర రావు, ఇతర ఉన్నత అధికారులు, అధికారులు, దసరా ఉత్సవ కమిటీ సభ్యులు, ఇల్లందు లేడీస్ క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, యాంకర్ హాబీబ్, సింగరేణియులు వారి కుటుంబ సభ్యులు, పరిసర గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీనియర్ పాత్రికేయులు కల్లోజి శ్రీనివాస్ కు మాతృ వినియోగం.

నివాళులర్పించిన టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: సీనియర్ పాత్రికేయులు టి యు డబ్ల్యూ జె (టి.జె.ఎఫ్) జిల్లా అధ్యక్షులు కల్లోజి శ్రీనివాస్ మాతృమూర్తి కల్లోజి జయమ్మ శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. హేమచంద్రాపురం లోని వారి నివాసం వద్ద టి పి సి సి సభ్యులు నాగా సీతారాములు జయమ్మ భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కల్లోజి శ్రీనివాస్ ను పరమార్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. పరమార్శించిన వారిలో యల్లావులపాపారావు, బొబ్బల వెంకట్ యాదవ్, కొలకాని హుస్సేన్, తరాల కుమార్, ముత్యబోయిన రాములు, ఎల్లావుల మోహన్ రావు, ఎల్లావుల జగన్మోహన్ రావు, ఎల్లావుల వెంకటేశ్వర్లు, చిన్న రాములు, సీనియర్ పాత్రికేయులు మోటమర్రి రామకృష్ణ, వట్టి కొండ రవి, సీమకుర్తి రామకృష్ణ, నరేష్, ఇనిగాల మొగిలి, చదలవాడ సూరి, చింతల చిరంజీవి తదితరులు ఉన్నారు.

ఐటిడిఏ కార్యాలయంలో వాహనాలకు సంప్రదాయ బద్ధంగా వాహన పూజలు.

● ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయం డ్రైవర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు రాఘవులు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పెన్ పవర్ అక్టోబర్ 13: ఆదిశక్తికి ప్రతికిగా నిలిచే దుర్గామాత సమక్షంలో ప్రతి ఆయుధం ఎంతో శక్తి కలిగి ఉంటుందని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయం డ్రైవర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు రాఘవులు అన్నారు.

శనివారం ఐటిడిఏ కార్యాలయం ఆవరణలో దసరా పండుగను పురస్కరించుకొని ఐటిడిఏ కార్యాలయంలోని వాహనాలకు సాంప్రదాయ బద్ధంగా డ్రైవర్ లందరూ కలిసి వాహన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగ ధర్మం గా మనము మనకు కేటాయించిన వాహనాలలో అధికారులను తీసుకొని ప్రతి మారుమూల ప్రాంతంలో పర్యటిస్తూ ఉంటామని, మనమందరం మనం పర్యటించే వాహనము ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా, మనం క్షేమంగా ఉంటూ ఎదుటివారిని ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆదిశక్తి స్వరూపిణి అయిన జగన్మాత మనల్ని కాపాడుతూ ఉంటుందని, దానిని పురస్కరించుకొని దసరా పండుగ రోజు ఆదిశక్తి స్వరూపిణి అయిన దుర్గామాతను పూజించి ఆయుధ పూజ చేయడం సాంప్రదాయమని, ప్రతి ఆయుధం ఎంతో శక్తిని కలిగి ఉంటుందని ఆయన తెలుపుతూ, విజయం చేకూర్చే విజయదశమి పర్వదినాన్ని చాలా సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటూ, ఐటీడీఏ కార్యాలయంలో పనిచేసే డ్రైవర్లు అయినా మనం ప్రతిరోజు తమకు కేటాయించిన వాహనాలను శుభ్రం చేసుకుని తప్పనిసరిగా పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని, మనతో ప్రయాణం చేసే అధికారులకు క్షేమంగా గమ్యస్థానానికి చేర్చి మన కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటిడిఏ కార్యాలయంలో పనిచేసే డ్రైవర్లు మడకం వెంకటేశ్వర్లు, బిక్షం, సురేష్, జానయ్య, మెకానిక్ జాను, అయిలయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ శంకుస్థాపన చేయడం చారిత్రాత్మక ఘట్టం..

● రాయల నాగేశ్వరరావు తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్

పెన్ పవర్ అక్టోబర్ 13: తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు డిప్యూటీ సిఎం భట్టి ఆలోచనలతో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేయటం చాలా సంతోషం అభినందనియం అని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు అన్నారు..అంతర్జాతీయ విద్యలో వస్తున్న మార్పులో పాటు సమాజంలో సామాజిక అంతరాలను తొలగిస్తూ కుల మతాలకు అతీతంగా విద్యార్థిని విద్యార్థులను ఒకే వేదికకు తీసుకువచ్చి సుమారు 125 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణలో విద్యాసంస్థలు ఏర్పాటు చేయటం అబినందనియం అని పేర్కొన్నారు..ఇప్పుడు ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలో చదివించలేక అరకొర విద్యతో ఉన్న అంతర్జాతీయ పోటీ ప్రపంచంతో తట్టుకోలేక తెలివైన విద్యార్థులు మంచి అవకాశాలు పోగొట్టుకున్నారు..ప్రపంచంలో క్రీడలలో మనం చాలా వెనుకబడి ఉన్నాం అందుకే విశాలమైన పాఠశాల ప్రాంగణంలో క్రీడలు గ్రంథాలయాలు ప్రొఫెషనల్ ఉపాధ్యాయులతో ప్రతి నియోజకవర్గానికి ఒక యంగ్ ఇండియా పాఠశాలలు ఏర్పాటు

చేయటం ఇలాంటి ఆలోచనలు తీసుకున్న ముఖ్యమంత్రి కి మరియు ఉప ముఖ్యమంత్రి కి మరియు మంత్రి మండలికి రాయల నాగేశ్వరరావు ధన్యవాదములు తెలియజేశారు..

టాప్ 2%సైంటిస్ట్ లో స్తానం సంపాదించుకున్న గిరిజన బిడ్డ

అభినందించిన తోటి మిత్రులు

పెన్ పవర్ అక్టోబర్ 13: ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని లోక్యతండా గ్రామానికి చెందిన వడిత్య నరేందర్ నాయక్ ప్రపంచంలో టాప్ 2% సైంటిస్ట్ లో ఒకరిగా స్తానం సంపాదించుకున్నారు. ఈ సందర్భంగా విషయం తెలుసుకున్న 2000 సంవత్సరం దమ్మపేట రెసిడెన్షియల్ స్కూల్ టెన్త్ బ్యాచ్ మిత్రులు ఘనంగా సన్మానించుకున్నారు. గిరిజన కుటుంబం లో పుట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ ఎన్ ఐ టీ వరంగల్ ప్రొఫెసర్గా టాప్ 2% సైంటిస్ట్ సెలెక్ట్ అయినందుకు సంతోషం వ్యక్తం చేశారు ఇలాంటి విజయాలు మరిన్ని అందుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో టి.తారా సింగ్ లాలు ప్రసాద్, బి. ప్రసాద్, వి.రవి , కె.మంగిలాల్ మరియు మిత్రులు పాల్గొన్నారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే రాగమయిని సన్మానించిన ఆర్. కృష్ణయ్య యూత్ రాష్ట్ర కార్యదర్శి మోదుగు బాలకృష్ణ..

తల్లాడ, పెన్ పవర్ అక్టోబర్ 13: సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ను ఆంధ్ర ప్రదేశ్ మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య ఎస్సీ, ఎస్టీ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి మోదుగు బాలకృష్ణ సన్మానించారు. ఆదివారం నియోజకవర్గంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యేను ఆయన మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఆర్. కృష్ణయ్యకు ప్రధాన అనుచరుడుగా ఉన్న బాలకృష్ణ ఆయన ఆదేశాల మేరకు ఎమ్మెల్యేను కలిసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, బీసీ సంఘం నాయకులు రావుల గోపి గౌడ్, తదితరులు ఉన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళ విభాగం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షురాలుగా గంధ మల్ల మల్లమ్మ ఎన్నిక.

పెన్ పవర్ అక్టోబర్ 13: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన శ్రీ మతి గంధమల్ల మల్లమ్మ ని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా విభాగం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షురాలుగా చీమ శ్రీనివాస్ వారిని నియమించడం జరిగింది.

మత సామరస్యాన్ని చాటిన నవరాత్రి ఉత్సవాలు.

- ఉత్సవాల నిర్వహణలో యువకుల పాత్ర అభినందనీయం.
- మున్సిపల్, జిపి, పోలీసు శాఖల పనితీరు భేష్.
- సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.
- విద్యానగరు లో మహా అన్నదాన కార్యక్రనాన్ని ప్రారంభించిన సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: కొత్తగూడెంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ ఆటపాటలు ప్రజల్లో ఉత్సాహాన్ని నింపటమే కాకుండా మత మతసామరస్యాన్ని చాటి చెప్పాయని సిపిఐ భద్రాద్రి జిల్లా ఎస్.కె సాబీర్ పాషా అన్నారు. నవరాత్రి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా విద్యానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మంటపంలో ఆదివారం మహా అన్నదాన కార్యక్రమాన్ని సాబీర్ పాషా ప్రారంభించారు. తొలత దుర్గాదేవి విగ్రహాన్ని సందర్శించి ప్రజలకు, ఉత్సవ కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణలో యువత పాత్ర కీలకంగా నిలిచిందని, మంటపాల ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిరంతరం శ్రమించి ప్రజలను ఒకే తాటిపైకి తెచ్చారని అన్నారు, ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంచేందుకు తమవంతు కృషి చేశారన్నారు. బతుకమ్మ, నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆదేశాలు, సూచనమేరకు మున్సిపల్, గ్రామపంచాయతీ శాఖలు చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని, అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ శాఖ చేపట్టిన బందోబస్తు భేషుగ్గా ఉందని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రజలు, ప్రభుత్వ శాఖల అధికారులు కలిసి ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో వాసిరెడ్డి మురళి, పోలిన శీను, పిపి రాధాకృష్ణ, జి.నగేష్, వాసిరెడ్డి ప్రసాద్, రామారావు, కృష్ణమోహన్, చావా శీను, అమర్ నాథ్, భాగం మాధవరావు, నేరేళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నారుగూడెంలో కన్నుల పండుగగా బతుకమ్మ ఉత్సవాలు

● వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

తల్లాడ, పెన్ పవర్ అక్టోబర్ 13: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో శనివారం రాత్రి బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, వీడీసీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగింది. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై చిన్నారులతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను గత ఏడాది ఈ ఉత్సవాల్లో భాగంగా ఇక్కడకు వచ్చానని, ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం ఎమ్మెల్యేగా గెలిచి మరలా ఇదే రోజు వస్తానని హామీ ఇచ్చానని, ఆ మాట కోసం మరలా విజయం సాధించి ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. తనను ఇంత పెద్ద ఎత్తున దీవించి ఆదరించినందుకు ప్రతి ఒక్కరికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. బతుకమ్మ వేడుకలు ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటుచేసిన మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. ఇటీవల డీఎస్సీ ఫలితాలలో ఉద్యోగాలు సాధించిన అన్నారుగూడెం యువకులను సన్మానించారు.అనంతరం సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మాజీ సర్పంచ్ మమత దంపతులు పారిశుధ్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా నూతన వస్త్రాలను బహుకరించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కిరణ్,రాయల రాము కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు దుగ్గినేని గోపయ్య, యలమంచి వెంకటయ్య, ఆపతి రామయ్య, యాల్లంకి వెంకటేశ్వరరావు,సందీపులు, రావురి అప్పారావు, మారెళ్ల వెంకటయ్య, సుధా నర్సింహారావు, మరియన్న, గొడ్ల ఇస్సాకు గ్రామ పెద్దలు, మహిళలు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

వలిగొండ మండల కేంద్రంలో న్యాయ సలహా కేంద్రం ప్రారంభోత్సవం.

వలిగొండ మండలం పెన్ పవర్ అక్టోబర్ 13: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన .టి. వెంకటేశం న్యాయవాది మీడియాతో మాట్లాడుతూ .మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో మెయిన్ రోడ్డు రాఘవేంద్ర హోటల్ ఆపోజిట్ లో ఆఫీసు ప్రారంభించడం జరిగిందని ఎవరైనా న్యాయం కోసం ప్రతిరోజు 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటామని .క్రిమినల్ కేసులు . సాధారణ కేసులు .ఏవైనా మా ద్వారా మీరు పరిష్కారం పొందవచ్చునని. మీకు అందుబాటులో ఉంటామని ఈ విషయం మండల ప్రజలు గమనించాలని కోరుతూ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని మండల నాయకులు ఈ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాలి బూడిదైన ఇల్లు.

భద్రాచలం లోని అశోక్ నగర్ కాలనీలో మంటలు చెలరేగి ఒక ఇల్లు దగ్ధమైంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: కాలనీలోని రామయమ్మ ఇంట్లో దీపం వెలిగించి అందరూ బయటకు వెళ్లిపోయారు. తర్వాత ఇల్లంతా ఫోగలు వ్యాపించి మంటలు చెలరేగాయి. దీంతో చుట్టు పక్కల వారు అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం అందించగా అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇల్లు మొత్తం కాలిపోయింది. ఇంటితో పాటు విలువైన సామాగ్రి కూడా కాలి బూడిదయ్యాయి.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.

● సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ డిమాండ్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: గౌరారం శాఖ మహాసభ కామ్రేడ్ సీతారాం ఏచూరి నగర్ లో కామ్రేడ్ మడకం ఆదెయ్య జెండా ఆవిష్కరణ తో ఘనంగా జరిగింది. ఈ మహాసభకు అధ్యక్షుడిగా మడకం నారాయణ వ్యవహరించారు. పాల్గొన్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి సాధించామని చెబుతున్న పాలకులు ఏజెన్సీలో వైద్యం అందక ఆదివాసుల ప్రాణాలు గాలి లో కలిసిపోవటాన్ని ఏ అభివృద్ధి కింద చూడాలని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పూర్తిస్థాయి వైద్యులు లేక అనేక అవస్థలు పడుతున్న ఏజెన్సీ ప్రజల పట్ల చిన్నచూపు చూస్తున్నారు అని అన్నారు. ఇద్దరు ప్రభుత్వ వైద్యులు ఉండవలసిన ములకపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో నేటికీ ఒక వైద్యుడు మాత్రమే అందుబాటులో ఉంటున్నారని దీనివలన వైద్యం అందక ప్రజలు ఇబ్బంది పడవలసి వస్తుందని ఆయన అన్నారు. ఇద్దరు వైద్యులు ఉండి ఉంటే ఉయిక సమ్మక్క ప్రాణాలు కోల్పోయేది కాదని వెంటనే రెండో వైద్యుని నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో కూడా పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడం తో ఈ ప్రాంత ఆదివాసి ప్రజలతో పాటు బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. అట్లా గేరక్తహీనత, అతిసారం, వైరల్ ఫీవర్ లతో ఇబ్బంది పెడుతున్న ప్రజలకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్మం చంద్రయ్య,, గోవర్ధన్, రమేష్, గోపాల్, కణితి లలిత, సోంది రాజమ్మ ఆదయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు సంఘం నేతకు మాతృ వియోగం.

● నివాళులర్పించిన సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీయూడబ్ల్యూజె 143 జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు కళ్ళాజి శ్రీనివాస్ తల్లి కళ్ళాజి జయమ్మ (80) అనారోగ్యంతో కొత్తగూడెం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో అనారోగ్యంతో మృతి చెందారు. మృతదేహాన్ని వారి స్వగృహం లక్ష్మీదేవిపల్లి మండలం, హేమ చంద్రపురంకు కుటుంబసభ్యులు తరలించారు. ఆమె మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబిర్ పాషా సందర్శించి మృతదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించారు. జయమ్మ మృతిపట్ల సంతాపాన్ని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, గేద్దాడు నగేష్, నేరేళ్ల రమేష్, రాజు, యెల్లావుల ఉపేందర్ తదితరులు ఉన్నారు.

దశదినకర్మలో పాల్గొన్న వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

వలిగొండ మండల పెన్ పవర్ అక్టోబర్ 13: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మాజీ సర్పంచి బోళ్ళ శ్రీనివాసు వాళ్ళ తల్లిగారు పరమపదించినారు దశదినకర్మలో వలిగొండ మండల పరిధిలోని మండల నాయకులు జిల్లా నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి మాజీ ఎంపీటీసీ పల్లెర్ల భాగ్యమరాజు జక్కజంగారెడ్డి వెంకట పాపిరెడ్డి. అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని కీర్తిశేషులు బోల్ల బాలమణి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.

దశదినకర్మలో పాల్గొన్న వలిగొండ మండల బిజెపి పార్టీ నాయకులు.

వలిగొండ మండల పెన్ పవర్ అక్టోబర్ 13: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని శివ సాయి ఫంక్షన్ హాలులో మాజీ సర్పంచ్ బోల్ల శ్రీనివాస్ వాళ్ళ తల్లిగారు బోల్ల బాలమని పరమపదించినారు.

వారి దశదినకర్మలో మండలం పరిధిలోని మండల నాయకులు జిల్లా నాయకులు బిజెపి పార్టీ కార్యకర్తలు రాష్ట్ర నాయకులు ఏలేచంద్రశేఖర్. జగన్మోహన్ రెడ్డి. యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు పాశం భాస్కర్ జిల్లా నాయకులు దంతూరి సత్తయ్య గౌడ్ మండల బిజెపి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కీర్తిశేషులు బోల్ల బాలమణి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించినారు

సాయి మందిరంలో ఘనంగా పుణ్య తిథి వేడుకలు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో విజయదశమి రోజున శ్రీ షిరిడి సాయిబాబా వారి పుణ్యతిది (బాబా వారు మహాసమాధి చెందిన రోజు) పురస్కరించుకొని ఉదయం బాబా వారికి పాలతో అభిషేకం జరిపారు. నూతన వస్త్రాలు అలంకరించి స్వర్ణాభరణాలు దరింపచేసి హారతి పాడారు.

శ్రీ షిరిడి సాయిబాబా వారు విజయదశమి పర్వదినాన సమాధి చెందిన రోజు కావున భద్రాచలం బాబా ఆలయంలో పుష్పాలతో బాబా వారి సమాధి అలంకరణ ఏర్పాటు చేశారు. భక్తులు బాబా వారి ని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం చిత్తజల్లు నాగ రమేష్ జ్ఞాపకార్థం వారి కుమార్తెలు అన్నదానం జరిపారు.

ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, ప్రధాన కార్యదర్శి చారు గుండ్ల సుబ్రహ్మణ్యం కోశాధికారి కుంచాల రమేష్, సభ్యులు గొర్ల వెంకటేశ్వరరావు, మందరపు నాగరాజు, అబ్బినేని శ్రీనివాసరావు తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ భూక్యా సాగర్ ఆత్మహత్యాయత్నం కు కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి

- సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్

ఇల్లందు నియోజకవర్గ పెన్ పవర్ అక్టోబర్ 13: ఆదివారం సేవాలాల్ సేన బూర్గంపాడు మండల అధ్యక్షులు సీతారాం నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ భూక్యా సాగర్ నాయక్ బూర్గంపాడు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న సమయంలో కొంతమంది పోలీస్ అధికారులు తనను గంజాయి కేసులో ఇరికించారని, అవమానాల గురి చేశారని మనస్థాపానికి గురై పురుగుమందు సేవించి ఆత్మహత్య ప్రయత్నించాడు, ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం పొందుతున్నాడు, వారి ఆత్మహత్యకు కారకులైన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు కానిస్టేబుల్ భూక్యా సాగర్ పురుగుమందు తాగి ఆత్మహత్యకు కారకులపై ప్రభుత్వం వెంటనే పోలీసు ఉన్నంత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి కఠినమైన చర్యలు తీసుకోవాలి అదేవిధంగా సాగర్ కు నాణ్యమైన వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని. ప్రభుత్వం అధికారులు సరైన పద్ధతిలో స్పందించకపోతే ఆందోళన చేపడుతామని అన్నారు సాగర్ కు ఏమైనా జరిగితే వాంగ్మూలంలో ప్రకటించిన పేర్లు వారే బాధ్యత వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా అధికార ప్రతినిధి బానోతు నాగరాజు నాయక్ మండల ప్రధాన కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్ మండల యువసేన అధ్యక్షులు బానోతు సురేష్ నాయక్ భూక్య నరేష్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

గార్ల పోలీస్ స్టేషన్ లో ఆయుధపూజ

ఇల్లందు నియోజకవర్గ పెన్ పవర్ అక్టోబర్ 13: ఇల్లందు నియోజకవర్గం గార్ల మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయుధ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తొలుత నిత్యం వినియోగించే ఆయుధాలకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకుండా ఉండేందుకు ఎస్సై జీనత్ కుమార్ చేతుల మీదుగా ఆయుధాలను అమ్మవారి పూజ పటం శమీ మొక్క వద్ద ఉంచి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు

ఆనవాయితీ ప్రకారం వాహనాలకు పూజలు నిర్వహించారు అనంతరం ఈ సందర్భంగా ఎస్సై జీనత్ కుమార్ మాట్లాడుతూ దుర్గామాత ఆశీస్సులతో ప్రజలు పోలీస్ సిబ్బంది ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్స్ బిక్షం జయరాజ్ కానిస్టేబుల్ సతీష్ కిషోర్ సిరాజ్ పాషా పుష్ప శ్రీను ప్రసాద్ రాము రైటర్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

వరుస ప్రమాదాలకు నిలయంగా మారిన గుంతలు...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: అశ్వాపురం, మొండికుంట అటవీ ప్రాంతంలోని ఎర్రమ్మ గుడి ప్రాంతంలో మణుగూరు నుండి కొత్తగూడెం వెళ్లే ఆర్ అండ్ బి రహదారి పై ఏర్పడిన భారీ గుంతలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. గత కొద్ది రోజులుగా ఈ ప్రాంతంలో వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారు. స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు గతంలో వాహనదారుల ఇబ్బందులను గుర్తించిన సంబంధిత అధికారులను రోడ్డుకు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. అధికారులు మాత్రం ఆ గుంతలో కొంచెం మట్టి వేసి చేతుల దులుపుకున్నారు. గుంతలో వేసిన మట్టి అంతా కొట్టుకు పోవడంతో మళ్లీ సమస్య మొదటికొచ్చింది. వాహనదారులు ప్రమాదల బారినపడుతున్నామని తక్షణమే సంబంధిత అధికారులు రోడ్డు పై ఏర్పడిన భారీ గుంతల సమస్య కు శాశ్వత పరిష్కారం

చూపించాలని వాహనదారులు కోరుతున్నారు.

గిరిజన ఉద్యోగులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నాము

సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ పవర్ అక్టోబర్ 13: ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డ భూక్య సాగర్ కానిస్టేబుల్ హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం చనిపోయారని తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ భగవంతుని ప్రార్థిస్తూ ఉన్నాము భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన ఉద్యోగులపై పై స్థాయిలో ఉన్న అధికారులు కింది స్థాయిలో ఉన్న గిరిజన ఉద్యోగి భూక్య సాగర్ ను అవమానాలకు గురి చేయడం వల్లనే కానిస్టేబుల్ గా ఉద్యోగం చేస్తున్న భూక్య సాగర్ మరణించాడని దీనికి కారకులైన వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ గా భూక్యా సాగర్ పురుగుమందు తాగి మరణించడం జరిగింది అతని మరణానికి కారకుల పై ప్రభుత్వం వెంటనే పోలీసు ఉన్నత అధికారులతో సమగ్ర విచారణ జరిపించి కఠినమైన చర్యలు తీసుకోవాలని అతని మరణానికి ముందు ఏదైతే వీడియో రూపంలో వాంగ్మూలం ఇచ్చారో వారిపై ప్రభుత్వ ఉన్నత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమాలు ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

తెలంగాణ ఉద్యమకారుల పోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా శ్రీ గంధ మల్ల బాలయ్య ఎన్నిక.

వలిగొండ మండలం పెన్ పవర్ అక్టోబర్ 13: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రానికి చెందిన శ్రీ గంధమల్ల బాలయ్య ను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ రాష్ట్ర నాయకులు చీమ శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేసినారు.

హనుమాన్ వార్షి కోత్సవానికి ఆహ్వానం పత్రిక , చెరుకు శ్రీనివాస్ రెడ్డికి , మాజీ ఎంపీటీసీ పబ్బ శ్రీనివాస్ గుప్తా

చేగుంట పెన్ పవర్ అక్టోబర్ 13: మెదక్ జిల్లా చేగుంట మండలం చందాయిపేట్ లో ఈ నేల 15,నుండి 17 వరకు నిర్వహించే శ్రీ హనుమాన్ వార్షికోత్సవానికి రావాలని దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని తన సగృహంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేసిన గ్రామ ఎక్స ఎంపీటీసీ పబ్బ శ్రీనివాస్ గుప్తా, నాయకులు శోభన్,ముత్యాలు, నాగరాజు యాదవ్, బుడ్డ ప్రదీప్, మల్లేష్ యాదవ్, బుడ్డ రాజు

న్యాయ సలహా కేంద్రం ప్రారంభోత్సవం.

వలిగొండ మండలం పెన్ పవర్ అక్టోబర్ 13: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన .టి. వెంకటేశం న్యాయవాది మీడియాతో మాట్లాడుతూ .మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని ఉద్దేశంతో మెయిన్ రోడ్డు రాఘవేంద్ర హోటల్ ఆపోజిట్ లో ఆఫీసు ప్రారంభించడం జరిగిందని ఎవరైనా న్యాయం కోసం ప్రతిరోజు 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటామని .క్రిమినల్ కేసులు . సాధారణ కేసులు .ఏవైనా మా ద్వారా మీరు పరిష్కారం పొందవచ్చునని. మీకు అందుబాటులో ఉంటామని ఈ విషయం మండల ప్రజలు గమనించాలని కోరుతూ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని మండల నాయకులు ఈ ప్రారంభోత్సవంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

యోగ డే నిర్వహించిన రాష్ట్ర బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఎలే చంద్రశేఖర్.

వలిగొండ మండలం పెన్ పవర్ అక్టోబర్ 13: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే గోకారం పాఠశాల ఆవరణలో యోగాడే సంస్కృతి కార్యక్రమాలు ఆటపాటలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులతో పాటు ప్రతి విద్యార్థికి టవల్స్ అందజేసినారు .

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బిజెపి పార్టీ నాయకులు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఏలే చంద్రశేఖర్ కు కృతజ్ఞత అభినందనలు తెలిపినారు.

వన ప్రేమికుడిని సన్మానించిన తెలంగాణ స్టేట్ గ్రీన్ రేంజర్ కోఆర్డినేటర్

ఇల్లందు నియోజకవర్గ పెన్ పవర్ అక్టోబర్ 13: ,తెలంగాణ రాష్ట్రంలోని పాఠశాలల్లో ప్రజల్లో,నిరంతరం పర్యావరణ చైతన్యం కలిగిస్తూ, ఫలాలే మానవుని నిజమైన ఆరోగ్యం అని తన దీక్షల ద్వారా నిరూపిస్తున్న ఆళ్లపల్లి మండలం ఎంపీపీ ఎస్ జాకారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మహమూద్ పాషా మనందరికీ సుపరిచితులే. ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలంలోని 24 ఏరియాలో నివసిస్తున్న సింగరేణి ఉద్యోగి దాట్ల వెంకటేశ్వరరావును సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో పాషా సహోదరుడు హైమద్ పాషా కూడా పాల్గొన్నారు. సన్మాన గ్రహీత గురించి పాషా మాట్లాడుతూ... వన ప్రేమికుడిగా కొన్ని వేల మొక్కలను ప్రజలకు పంచి పెడుతున్న దాట్ల వెంకటేశ్వరరావు పర్యావరణానికి చేస్తున్నటువంటి కృషిని గుర్తించి ఆయనను గౌరవించుకోవడం ఎంతైనా అవసరమని అన్నారు. దాట్ల వెంకటేశ్వరరావు మొక్కలను ప్రాణప్రదంగా భావిస్తారని అన్నారు.ప్రతి వ్యక్తి జీవితంలో మొక్కలు ఉండాలి, మొక్కలే మానవ మనుగడకు మూలాధారం అన్న రీతిలో జీవించడం ఆయనకే సాధ్యమని అన్నారు. ఈ సందర్భంగా దాట్ల వెంకటేశ్వరరావు పాషకు వారి సహోదరుడికి కృతజ్ఞతలు తెలియజేశారు.

యాదాద్రి స్వామివారికి వెండి కలశాలు బహుకాణ

యాదగిరిగుట్ట పెన్ పవర్ అక్టోబర్ 13: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ఐదు వెండి అభిషేకే కలశాలకు ఆదివారం మల మల్లెల నిర్మింగరావు రేణుక దంపతులు ఆలయ ఈవో భాస్కర్ రావు చేతుల మీదుగా స్వామివారికి విరాళంగా అందజేశారు. ముందుగా స్వా మి వారిని దర్శించుకుని ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బ్యాక్ పెయిన్ వేధిస్తుందా.. అయితే మీకు బెస్ట్ ఎక్సర్ సైజ్ టిప్స్ ఇవే.. !

రోజుల తరబడి వెన్ను నొప్పి ఉందా?..మెడ ఎట్టేయడం,కదులుతున్నపుడు వచ్చే తీవ్రమైన నొప్పి వస్తుందా? అయితే జాగ్రత్త.. ఇవి మీ వెన్నెముక ప్రమాదంలో ఉందని చెప్పే సంకేతాలు. ఆరోగ్యంగా ఉన్న వెన్నెముక మన శరీరానికి సపోర్టివ్ గా ఉంటుంది. మీ నాడీ వ్యవస్థను రక్షిస్తుంది. అయితే వెన్నెముకను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఎందుకంటే మన శరీరానికి నిర్మాణాత్మక సపోర్టు ఇస్తుంది కాబట్టి. కదలడానికి, ఈజీగా మూవ్ కావడానికి సహకరించడమేకాదు.. శరీరానికి, మెదడుకు మధ్య సమాచారం ప్రసారం చేసే నాడీ వ్యవస్థ వెన్నుపామును రక్షిస్తుంది.

మీ వెన్నుముక ఆరోగ్యం మీపైనే ఆధారపడి ఉంటుంది. వెన్నుముక రక్షించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తే దీర్ఘకాలిక నొప్పి, కదలికలపై ప్రభావానికి దారితీస్తుంది. సరాలు దెబ్బతినే అవకాశాలు న్నాయని సీకే బిర్లా హాస్పిటల్ గురుగ్రామ్ లోని స్పైనల్ సర్జరీ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ భానోట్ చెబుతున్నారు. వెన్నెముక ఆరోగ్యం దెబ్బతినే వరకు నిర్లక్ష్యం చేయొద్దు.. రెగ్యులర్ వ్యాయామం, సరైన భంగిమ, మంచి అలవాట్లతో వెన్నుముక సంబంధిత సమస్యలకు చెక్ పెట్టొచ్చు అంటున్నారు. కొన్ని మార్గాలు చెప్పారు అవేంటో చూద్దాం.

వెన్ననొప్పిని తగ్గించేందుకు బెస్ట్ ఎక్సర్‌సైజులు..

సాధారణంగా మనం వ్యాయామం చేసేటప్పుడు, కూర్చున్నప్పుడు ఇష్టానుసారంగా చేస్తుంటాం.. మనం చేసే వ్యాయామం, కూర్చునే భంగిమలపైనే మన వెన్నెముక ఆరోగ్యం ఆధారపడి ఉందంటున్నారు డాక్టర్లు. పైలేట్స్, యోగా అనే రెండు వ్యాయామాలు ఆరోగ్యకరమైన అలవాట్లు ఏర్పరుచుకునేందుకు, మీ భంగిమపై అవగాహన పెంచేందుకు సహాయపడతాయంటున్నారు.

కాళ్లు, భుజాలు, వీపు లక్ష్యంగా వ్యాయామం..

మనం రోజూ చేసే వ్యాయామంలో ముఖ్యంగా బరువులు ఎత్తే వ్యాయామం, రెసిస్టెన్స్ బ్యాండ్ లతో పనిచేయడం ద్వారా వెన్నెముక బలోపేతం చేయొచ్చుంటున్నారు. కాళ్లు, భుజాలు, వీపు లక్ష్యంగా ఎక్సర్ సైజులు చేయాలి.. ఇలాంటి సమయంలో గాయాలు కాకుండా ఉండేందుకు, ఎక్కువ బలం పెంచడానికి ఎల్లప్పుడు సరైన షేప్ ను ఎంచుకోవాలంటున్నారు.

కోర్ కండరాలను బిల్డప్ చేయాలి

వెన్నెముక ఆరోగ్యంగా ఉండాలంటే దాని వెంట ఉండే కోర్ కండరాలు బలంగా ఉండాలి.. వీటిలో కొన్ని వెనకభాగంలో, ముందు కడుపు భాగంలో ఉంటాయి. ఈ కండరాలను బలోపేతం చేసేందుకు పలకలు, బ్రిడ్జెస్, క్రంచెస్ వ్యాయామాలు చేయాలి. బలమైన కోర్ కండరాలు, బెస్ట్ భంగిమకు సహాయపడుతుంది. వెన్నెముకపై ఒత్తిడిని తగ్గిస్తుంది. తక్కువ ప్రభావం గల వ్యాయామాలు: నడక, ఈత, సైక్లింగ్ వంటి తక్కువ ప్రభావం చూపే ఏరోబిక్ వ్యాయామాలు వెన్నుముక ఆరోగ్యానికి అద్భుతమైనవి. ఈ వ్యాయామాలు వెన్నెముక చుట్టుపక్కల కండరాలకు రక్త ప్రసరణను పెంచుతాయి. రికవరీని ప్రోత్సహిస్తాయి.వారానికి కనీసం 150 నిమిషాల మితమైన ఏరోబిక్ వ్యాయామం మీ వెన్నుముకను ఆరోగ్యంగా ఉంచి బ్యాక్ పెయిన్ ను నివారిస్తుంది.

బ్యాలెన్సింగ్ కోసం ట్రైనింగ్: తాయ్ చీ, సాధారణ బ్యాలెన్సింగ్ భంగిమలు మీ వెన్నెముక స్థిరత్వాన్ని మెరుగుపరుస్తాయి. ఇవి వ్యాయామం చేసేటప్పుడు వెన్నెముక గాయపడకుండా నివారిస్తుంది. మీ రోజువారి వ్యాయామంలో బ్యాలెన్స్ శిక్షణను చేర్చడం ద్వారా మొత్తం వెన్నెముక ఆరోగ్యానికి ఎంతో సహకరిస్తుంది..

ఎక్కువ సమయం కూర్చోవద్దు:

ఇది వ్యాయామం కాదు కానీ వెన్నెముక ఆరోగ్యం ఉండాలంటే ఎక్కువ సమయం కూర్చోకుండా ఉండాలి. ఎక్కువ సమయం కూర్చుంటే వెన్నెముకకు ఇబ్బంది, కండరాల బిగుసుకుపోతాయి. వెన్నుముకను ఆరోగ్యంగా ఫ్లెక్సిబుల్ ఉంచాలంటే ప్రతి 30 నుంచి 50 నిమిషాలకు ఒకసారి నిలబడటం గానీ, ఒళ్లు విరుపు అంటారు అలా శరీరాన్ని సాగదీయడం గానీ చేయాలంటున్నారు డాక్టర్లు.

వెన్నెముకకు సంబంధించిన వ్యాయాన్ని మొదలు పెట్టే ముందు నిపుణుల సూచనలు పాటించడం చాలా ముఖ్యం. వెన్నుముక సమస్యలు ఉన్నట్లయితే హెల్త్ కేర్ ప్రొఫెషనల్ లేదా ఫిట్ నెస్ ట్రైనర్ ను సంప్రదించాలి. ఇది ఎక్సర్ సైజ్ చేసే సమయంలో మీకు ఎంతగానో ఉపయోగపడుతుంది. బ్యాక్ పెయిన్ కు చెక్ పెట్టొచ్చు.

పిల్లలు మిమ్మల్ని సతాయిస్తున్నారా.. అయితే ఈ విధంగా డీల్ చేయండి

ఒకప్పుడు చిన్నపిల్లల్ని పెంచడం. పెద్ద సమస్య కాదు. గుక్కెడు పాలు తాగి, ఎక్కడ కూర్చోమంటే అక్కడ కూర్చునే వాళ్లు, మారాం చేయడం, మొండిగా వాదించడం పిల్లలకు అసలు తెలిసేవే కావు. ఇప్పుడున్న పరిస్థితి దానికి భిన్నంగా ఉంటోంది. పెద్దవాళ్ల సాయం లేకుండానే అన్ని పనులు నేర్చుకోవడం, అదే కావాలి.. ఇదే కావాలి' అనే మొండిపట్టు నేటి పిల్లల్లో ఎక్కువగా కనిపిస్తోంది. అది మంచికా? చెడుకా? అనే విషయం పక్కన పెడితే... అలాంటి వాళ్లతో ఎలా వ్యవహరించాలో తెలుసుకుంటే ముఖ్యం.ఈ జనరేషన్ పిల్లలు... అమ్మానాన్నలకు పెద్ద తలనొప్పే తెచ్చిపెడుతున్నారు. వాళ్ల ప్రవర్తనలో వస్తున్న మార్పులు పెద్దవాళ్లను ఆలోచనల్లో పడేస్తున్నాయి. దాంతో అమ్మానా న్నలు తమ పిల్లల్ని చుట్టుపక్కన ఉన్న పిల్లలతో పోల్చుకుని మరింత కంగారు పడుతున్నారు.. నిజానికి పిల్లలందరూ ఒకలా ఉండరు. ఒక్కొక్కరు ఒక్కోలా ఆలోచిస్తారు.

అలాగే ఒకే విషయంలో ఒక్కోలా స్పందిస్తారు. అందుకే నేటి తల్లులకు పిల్లల విషయాల్లో చాలా సవాళ్లు ఎదురవుతున్నాయి.రెండేళ్ల పిల్లల్లో చాలామంది ఏదైనా పెడితే వద్దని కింద పడేస్తారు. అలాంటప్పుడు అమ్మా నాన్నలు వాళ్లపై కోప్పడటం, కొట్టడం చేయొద్దు. అలాగే వేరే పిల్లల ప్రస్తావన తేవడం, పోల్చడం కరెక్ట్ కాదు. అన్నం నోట్లోకి వెళ్లాలి తప్ప నేల మీద కాదని నెమ్మదిగా చెప్పాలి. కుటుంబం అంతా కలిసి తినడం వల్ల ఇలాంటి పరిస్థితుల ను తగ్గించొచ్చు. అలాగే పెట్టే దాని గురించి ఆస క్తిగా నాలుగు మాటలు చెప్తే, వాళ్లలో తినాలనే ఆసక్తి పెరుగుతుంది.

మూడేళ్ల అక్కకి ... ఏడాది వయసున్న తమ్ముడు కొన్నిసార్లు శత్రువుగా మారొచ్చు. తమ్ముడ్ని కొట్టడం, వాడి బొమ్మలు తీసేసుకోవడం లాంటివి సాధారణంగా జరుగుతుంటాయి. అమ్మానాన్నలు ఎప్పుడూ 'నీ బొమ్మలు తమ్ముడి కి ఇవ్వు, వాడితోనే ఆడుకో... జాగ్రత్తగా చూసుకో అని ఆర్డర్లు వేయడం వల్ల ఇలాంటివి రావచ్చు. బాబు పుట్టక ముందు అమ్మానాన్నలు ఎక్కువ టైమ్, అటెన్షన్ కూతురిపైనే పెడతారు. ఆ తరువాత ఇంకొకరు పుట్టిన తరువాత అవన్నీ ఒక్కసారిగా దూరమవ్వడం వల్ల కూడా మూడేళ్ల పాప ప్రవర్తనలో మార్పులు రావచ్చు. చాలాసార్లు అలాంటివి తెలియకుండానే జరుగుతాయి. అందుకే బాబు విషయంలో పాపను తిట్టడం, బెదిరించడం, బాధ్యతలు బల వంతంగా రుద్దడం సరికాదు. చిన్నపిల్లాడితోనే కాకుండా పాపతో గడపడానికి కూడా అమ్మానా న్నలు టైమ్ ఇవ్వాలి. ఇద్దర్నీ సమానంగా చూస్తే, పిల్లల్లాగే వాళ్ల బంధం కూడా ఆరోగ్యంగా పెరుగుతుంది.

నాలుగేళ్ల పిల్లాడు... ఏది చెప్తే, దానికి వ్యతిరేకంగా చేస్తున్నాడా? అయితే అది పూర్తిగా అమ్మానాన్నల తప్పే ఎలాగంటే పిల్లలైనా ... పెద్దలైనా ఆర్డర్లను అంత సులువుగా అంగీకరించలేరు. ఇదే విధంగా పిల్లలతో 'చెప్పింది చెయ్యి, ఎందుకింత మొండిగా చేస్తున్నావ్? చెప్తే అర్థం కావట్లేదా?' లాంటి మాటలు ఉపయోగించొద్దు. చిన్నప్పట్నించే పిల్లలకు కొన్ని విషయాల్లో స్వేచ్ఛ నివ్వాలి. వాళ్లకు నచ్చిన పనుల్ని చేయనిస్తూనే.... మంచి ఏదో, చెడు ఏదో గమనించాలి. మొండిగా ఉంటున్న పిల్లలకు అమ్మానాన్నలు ఎప్పుడూ' చాయిస్ ఇవ్వాలి. నాలుగు చెప్పి, అందులో ఒకటి సెలెక్ట్ చేసుకోమనాలి. ఇంకో మార్గం ఏంటంటే... పిల్లలనే కొన్ని విషయాల్లో ఇన్ చార్జిగా మార్చాలి. అప్పుడు వాళ్లలో విషయం జ్ఞానం పెరిగి, ఏది కరెక్టో తేల్చుకుంటాడు.

ఐదేళ్లు వచ్చినా... కొంతమంది పిల్లలు తెలివితక్కువగా వ్యవహరిస్తారు. మాట్లాడే మాటల్లో చేసే పనుల్లో ఆలోచన ఉండదు. అలాంటి పరిస్థితుల్లో వాళ్లపై అరవడం, కొట్టడం, ఇది కూడా తెలియదా?" అనడం వంటివి వాళ్లలో కాన్ఫిడెన్స్ లెవల్ని తగ్గిస్తాయి. అందుకే వాళ్ల తెలివితక్కువతనాన్ని నలుగురిలో బయటపడేలా చేయకూడదు. వాళ్లను దగ్గరికి తీసుకుని చెప్పడం, వాళ్లకు తెలియని విషయాలపై అవగాహన కల్పించడం సరైన పద్ధతి. మెచ్యూరిటీ అనేది పిల్లల్లో తెలుసుకున్న విషయాలను బట్టి వస్తుంది. అందుకే వాళ్లతో చుట్టూ జరుగుతున్న విషయాల గురించి చర్చిస్తూ ఉండాలి.

రిలేషన్ : మీ ప్రేమ ఎంత పర్ఫెక్ట్.. తెలుసుకోవటం ఎలా.. ఈ చిట్కాలతో తెలిసిపోతుంది..!

ప్రేమించడం చాలా ఈజీ. కానీ, జీవితాంతం వాళ్లతో అన్యోన్యంగా, స్నేహంగా ఉండటమే చాలా కష్టం అలా ఉండాలంటే.. దానికి ఎమోషనల్ సేఫ్టీ కావాలి. పిచ్చిగా ప్రేమించినా... ఎమోషనల్ గా క్లోజ్ గా ఫీల్ కాననప్పుడు ఆ బంధం నిలబడుతుందా? అంటే.. వాళ్ళు కొంతకాలం కలిసి ఉన్నా.. చివరికి నిరాశే మిగులుతుంది. కాబట్టి ఎమోషనల్ సేఫ్టీ' రహస్యాన్ని చేధించాల్సిందే!

ఇద్దరు కలిసి ఉండటానికి ఏం కావాలి.. మంచి ఇల్లు సకల సౌకర్యాలు ఉంటే సరిపోతాయా? ఎవరినడిగినా సరిపోవు! దానికన్నా ముందు వాళ్లిద్దరి మధ్య ప్రేమ ఉండాలి' అని చెప్పేస్తారు. నిజమే కానీ కేవలం ప్రేమ ఉంటే సరిపోదు హృదయంలో ఫీలయ్యే ప్రేసుకూ, అనుభవంలోకి వచ్చే ఎమోషన్స్ కు మధ్య తేడా ఉంటుంది. ఎంత పిచ్చిగా ప్రేమించినా రిలేషన్స్ సక్సెస్ ఫుల్ గా కొనసాగాలంటే ఇద్దరి మధ్యలో 'నమ్మకం' ఎమోషనల్ సేఫ్టీ' ఫీలింగ్స్ కచ్చితంగా ఉండాలి. అన్యోనమైన బంధానికి 'ఎమోషనల్ సేఫ్టీ' అనేది పునాది లాంటిది. పార్ట్నర్స్ ఇద్దరి మధ్య ఎమోషనల్ కనెక్షన్ ఉండాలి. ఇద్దరూ 'ఎమోషనల్ సేఫ్టీ' కాగలిగినప్పుడే అది 'జెస్ట్ రిలేషన్ షిప్ 'గా పేరు తెచ్చుకుంటుంది.

బాధ, భయం, కోషం, సంతోషం, నమ్మకం.. ఇలా మనిషిలో రకరకాల ఎమోషన్స్ ఉంటాయి. సందర్భాన్ని బట్టి అవి బయటపడుతుంటాయి. ఎప్పుడైతే.. ఈ ఎమోషన్స్ అన్నిటిని తన పార్ట్ నర్స్ అర్థం చేసుకుంటారో. .. అప్పుడే ఎమోషనల్‌గా సేఫ్ గా ఫీల్ అవుతారు. అప్పుడు ఆ వ్యక్తితో లోలోపల రిలాక్స్ గా ఉంటారు. మాట్లాడేటప్పుడు తమ రక్షణ కవచాలు తీసి మాట్లాడతారు. విశ్వాసంగా.. ఫ్రీగా ఫీలవుతారు. ఇందులో తమని బాధించిన విషయాల్ని, అసంతృప్తి కలిగించే విషయాల్నే కాకుండా విమర్శల తాలుకు ఎమోషన్స్‌ని కూడా గౌరవిస్తారు.

ఈ నాలుగు ఉంటే..

పెళ్లితో ఒక్కటైన బంధం సక్సెస్ కావాలంటే ఏంకావాలి? ఈ టాపిక్ మీద రీసెర్చ్ చేసిన జాన్ గాట్ మన్ రీసెర్చ్ ప్రకారం.. ముఖ్యంగా నాలుగు అంశాలు రిలేషన్ షిప్ ని ప్రభావితం చేస్తాయి అంటాడాయన. వీటిని సరిగ్గా వీటి చేయకపోవడం వల్లే చిక్కుల్లో పడతారని, ఆయన చెప్పాడు. ఆత్మరక్షణ, విమర్శ, తిరస్కారం ఎంత అడిగినా సమాధానం చెప్పకపోవడం బ్లేమ్ చేయడం, అవమానించడం, రిజెక్ట్ చేయడం లాంటి బాధతో కూడిన ఫీలింగ్స్ ని ఎదుర్కొవడానికి ఆత్మరక్షణలో పడతారు. కంటికి కనపడని ఆ గోడ గుండెను సున్నితంగా, ఓపెన్ గా ఉంచడానికి అనుమతించదు. "సేఫ్ గా లేము' అనే ఫీలింగ్ వచ్చినప్పుడు తమని తాము రక్షించుకోవడానికి

మనను చాలాదారుల్ని వెతుకుతుంది. తమకు తాము ఒక కవచాన్ని ఏర్పరుచుకొని, తన పార్ట్నర్ కి దూరంగా ఉండటం మొదలు పెడతారు. కేవలం పార్ట్నర్ తోనే కాదు.. ఎదుటి వాళ్లను కూడా విమర్శిస్తారు. తమతో పాటు, ఎదుటి వాళ్ల పట్ల కూడా కఠినంగా మారుతారు. ఏం అడిగినా చెప్పరు. ..ఎమోషనల్ సేఫ్టీ లేనప్పుడు ఈ నాలుగు అంశాల చుట్టే మనసు పరుగులు తీస్తుంది.

సేఫ్ ఫీలింగ్

పార్ట్నర్ తో ఎప్పుడు సేఫ్ గా ఫీల్ అవుతారో అప్పుడు ఆత్మరక్షణలో పడాల్సిన అవసరం ఉండదు. ఎందుకంటే అన్ని ఎమోషన్స్ కు అక్కడ గౌరవం ఉంటుంది. తన పార్ట్నర్ గౌరవంతో ట్రీట్ చేసినప్పుడు లోలోపల రిలాక్స్ అవుతారు. "నిజంగా నేనేంటో తనకు తెలుసు. నేను చెప్పింది విని అర్థం చేసుకుంటారు. కొంచెం కోప్పడినా.. వాళ్లతోనే రిలాక్స్ అవుతాం' అనుకున్నప్పుడు వాళ్ల మధ్య నమ్మకం, అన్యోన్యత ఇంకా ఇంకా పెరుగుతుంది. నమ్మకం ఉన్నచోట సెల్ఫ్ డిఫెన్స్ ఉండదు. మనం ఏం కోరుకుంటామో. ..ముందుగా దాన్ని ఎదుటి వాళ్లకు ఇవ్వడం వల్ల ఆ బంధం బలపడుతుందని గుర్తుంచుకోవాలి.

ప్రేమ పరస్పరం ఇచ్చిపుచ్చుకోవడాన్ని కోరుకుంటుంది. తన పార్ట్నర్ ప్రపంచం వైపు తనని తాను విస్తరించుకుంటూ ఉంటుంది. వాళ్లు ఎమోషనల్ గా సేఫ్ గా ఫీల్ అయ్యేలా చేస్తుంది. అప్పుడు అన్యోన్యతని ఎంజాయ్ చేస్తారు. దీన్ని ఇండిపెండెడ్ లవ్' అంటారు.ఈ లవ్‌కి తమ మీద తమకు అవగాహన కలిగినవాళ్లు... ఇద్దరు ఇండిపెండెడ్ పార్ట్నర్స్ ఉంటే సరిపోతుంది. వీళ్లు తమతో పాటు తన పార్ట్నర్ పట్ల ఎమోషనల్‌గా నిజాయితీగా ఉంటారు.

హింస ఉండదు

తమని మోసం చేసే వాళ్లలో ఎప్పటికీ సేఫ్‌గా ఫీల్ కాలేరు. వాళ్ల చేతలు అనుకూలంగా లేనప్పుడు నిజం చెప్పలేనప్పుడు వాళ్ల సమక్షంలో సేఫ్ గా ఉండలేరు. ఈ ప్రపంచంలో ఎవ్వరూ పర్‌ఫెక్ట్ గా ఉండరనేది నిజం. కానీ మన లోపాల్ని వదిలిపెట్టి ఎదుటి వాళ్ల లోపాలు, తెలుసుకోవడం చాలా ఈజీ. బెస్ట్ రిలేషన్ షిన్ అని పేరు పడ్డా... లోపాలు వెతికినప్పుడు ఇది నమ్మకాన్ని దెబ్బ తీస్తుంది. ఎమోషనల్ సేఫ్టీ ఇద్దిరినీ ఎప్పటికప్పుడు కలుపు తుంది. ఎలాంటి అడ్డంకులు వచ్చినా.. ఇద్దరూ కూర్చోని మాట్లాడుకుంటారు తప్పా... హింసతో కూడిన గొడవకు దిగరు . అంటే ఎమోషనల్ సేఫ్టీ ఉన్న చోట హింసకు తావు ఉండదు. అయితే ఎమోషనల్ గా ... సేఫ్ గా ఫీల్ కాకపోవడానికి ఒక్కోసారి గత రిలేషన్ షిప్ అనుభవాలు కూడా కారణం కావొచ్చు... లేదా ఫ్యామిలీలో కూడా అంతకుముందు ఉన్న రిలేషన్ షిప్స్ అసుభవాలూ భయపెట్టొచ్చు. అయితే... నిజమైన ఫీలింగ్స్ ని తన పార్ట్నర్ ముందు బయట పెట్టినప్పుడు మాత్రమే 'ఎమోషన్ సేఫ్టీ ఫీల్ అవుతున్నామా? లేదా? అని తెలిసొస్తుంది!

అలాంటప్పుడు జీవితం ఇంకా ఉన్నతంగా మారుతుంది. జీవితం విలువ మరింత పెరుగుతుంది. వాళ్లతో ఉండే మెంటల్‌కనెక్షన్... మనం ఎలా ఉన్నామో అలాగేవాళ్లు అంగీకరించారని ఫీల్ అయ్యేలా చేస్తుంది. వాళ్ల ముందు విమర్శ రిజెక్షన్ లాంటి భయాలేం లేకుండా సున్నితమైన ఫీలింగ్స్ ని... కోరికల్ని ఎక్స్ ప్రెస్ చేయగలుగుతారు.

చంద్రబాబు సూపర్ గుడ్ న్యూస్.. ఐదు లక్షల రూపాయల వరకూ

హైదరాబాద్ పెన్ పవర్: దసరా పండగ నాడు చంద్రబాబు నాయుడు ఏపీలో మహిళలకు గుడ్ న్యూస్ చెప్పారు. డ్వాక్రా మహిళలకు ఐదు లక్షల రూపాయల వరకూ వడ్డీ లేని రుణాలను అందించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. డ్వాక్రా సంఘాలు అంటేనే చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారు. డ్వాక్ర గ్రూపుల ద్వారా మహిళల్లో స్వయం ఉపాధి శక్తిని పెంచి, ఇంటికి యజమానిగా మహిళలను తీర్చిదిద్దాలన్న ప్రయత్నంలోనే ఆయన డ్వాక్రా మహిళలకు శ్రీకారం చుట్టారు. ఆయన అధికారంలో ఉన్నప్పుడల్లా డ్వాక్రా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుండటం చంద్రబాబు నాయుడుకు అలవాటు. ఎన్నికల ప్రచార సమయంలోనూ డ్వాక్రా గ్రూపులకు ప్రత్యేకంగా వరాలు ప్రకటించారు కూడా. డ్వాక్రా గ్రూపులు శక్తిమంతమైతే రాష్ట్రం ఆర్థికంగా మరింత శక్తిమంతమవుతుందని నమ్ముతారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా పలు నియోజకవర్గాల్లో డ్వాక్రా మహిళలతో సమావేశమై వారితో ముఖాముఖి కార్యక్రమాలను నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వారికి వడ్డీ లేని రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళలే మహారాణులని, గ్రామీణ స్థాయిలో మహిళలు స్వయం ఉపాధి పొందడానికి డ్వాక్రా సంఘాలు ఎంతో దోహదం చేస్తాయని ఆయన నిరంతరం చెబుతూ వస్తుంటారు. %ూశ్రీంశీ =ఘుఽ – ఽఱతీబఘ్రీఖ% : బ్రహ్మోత్సవాలకు తిరుమల శ్రీవారి ఆదాయం ఎంతంటే? ఐదు లక్షల వడ్డీ లేని రుణాలను... ప్రస్తుతం ఆయన ముఖ్యమంత్రి అయిన వెంటనే ఐదు లక్షల రూపాయల వడ్డీ లేని రుణాలను డ్వాక్రా మహిళలకు అందించాలని నిర్ణయించారు. దీనిపై డ్వాక్రా మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. డ్వాక్రా సఘాలలోని ఎస్సీ మహిళలకు లక్ష రూపాయల నుంచి ఐదు లక్షల రూపాయల వరకూ రుణాలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ రుణంలో రాయితీ కూడా ఉంది. యాభై వేల రూపాయల రాయితీ కూడా ప్రభుత్వం ఎస్సీ మహిళ గ్రూపు సభ్యులకు అందచేస్తుంది. రాయితీ పోను, మిగిలిన రుణంపై ఎటువంటి వడ్డీ ఉండదని అధికారులు చెబుతున్నారు. చిరు వ్యాపారాలతో పాటు చిన్నతరహా కుటీర పరిశ్రమలు, తయారీ సేవా రంగంలో ఉన్న వారికి ఈ రాయితీ రుణాలను ప్రభుత్వం ఇవ్వనుంది. అయితే తీసుకున్న మొత్తాన్ని తిరిగి ఇరవై నాలుగు నుంచి అరవై నెలల్లో వాయిదా పద్ధతుల్లో చెల్లించాల్సి ఉంటుందన్న నిబంధన పెట్టింది. రాయితీని చివరలో మినహాయిస్తారు.

జగన్ బీజేపీకి ఝలక్ ఇవ్వనున్నారా? ఇండియా కూటమి వైపు చూస్తున్నారా?

హైదరాబాద్ పెన్ పవర్: వైఎస్ జగన్ ఆలోచనల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది. బీజేపీ వాడుకుని వదిలేసే రకం అన్న నిర్ణయానికి వచ్చారు. నాడు చంద్రబాబు, నేడు తాను బీజేపీ దెబ్బకు బలయిపోయానని వైఎస్ జగన్ గట్టిగా విశ్వసిస్తున్నారు. అందుకే ఆయన స్వరం ఇటీవల కాలంలో మారుతుంది. ఆయనతో పాటు వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి లాంటి వాళ్లు కూడా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి వ్యతిరేకంగా కామెంట్స్ చేస్తున్నారు. దీన్ని బట్టి బీజేపికి దూరమవ్వాలన్న ఆలోచనలో ఉన్నట్లే కనపడుతుంది. జగన్ మాటలను బట్టి అది సులువుగా అర్థమవుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తనకు అన్యాయం చేసిందన్న ధోరణిలో జగన్ ఉన్నారు.

నిజానికి జగన్ ఎప్పుడూ బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోలేదు. అలాగని వ్యతిరేకించలేదు. 2014లో జగన్ ను తమ పార్టీతో పొత్తు పెట్టుకోవాలని జగన్ ను ఆ పార్టీ నేతలు కోరారని అప్పట్లో అనేక కథనాలు కూడా వచ్చాయి. కానీ మాత్రం 2014, 2019, 2024 ఎన్నికల్లో బీజేపీతో ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకోలేదు. కాకుంటే 2019 ఎన్నికల్లో గెలిచి ముఖ్యమంత్రి అయిన తర్వాత తన పార్టీ బీజేపీ కేంద్రంలో ప్రవేశ పెట్టిన ప్రతి బిల్లుకు మద్దతు తెలిపింది. ఇండియా కూటమికి దూరంగానే జగన్ నాటి నుంచి నిలిచారు. కాంగ్రెస్ తనను అక్రమ కేసులు పెట్టి జైలులో వేశారన్న ఏకైక కారణంతో ఆ పార్టీకి దూరంగా ఉంటూ వచ్చారు. పైగా రాష్ట్ర విభజనకు కాంగ్రెస్ కావడం, వ్యతిరేకత ప్రజల్లో ఉండటంతో దాని దరి చేరలేదు. %ూశ్రీంశీ =ఘుఽ – జఘ్రుఅఽతీఖుఖుఎబ% : చంద్రబాబు సూపర్ గుడ్ న్యూస్.. ఐదు లక్షల రూపాయల వరకూ చాలా హోప్స్ పెట్టుకుని... 2024 ఎన్నికలలో జగన్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. తాను అమలు చేసిన సంక్షేమ పథకాలు తనను గట్టెక్కిస్తాయని గట్టిగా విశ్వసించారు. అస్సలు టీడీపీతో బీజేపీ పొత్తు పెట్టుకోదని కూడా నమ్మారు. కానీ బీజేపీ, జనసేన, టీడీపీ పొత్తు కుదిరింది. అయినా జగన్ ఒంటరిగానే పోటీ చేశారు దారుణంగా ఓటమి పాలయ్యారు. ఎంత కాన్ఫిడెంట్ గా ఉన్నారంటే జగన్ ఎన్నికల కౌంటింగ్ కు ముందు దేశంలోనే వైసీపీ రికార్డు స్థాయిలో విజయం సాధిస్తుందని చెప్పారు. అంత కాన్ఫిడెంట్ గా ఉన్న జగన్ కు ఫలితాల తర్వాత దిమ్మతిరిగిపోయింది. తన ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎందుకు వచ్చిందో ఆయనకు అర్థం కాలేదు. అందుకు ఈవీఎంలు కారణమని, పరోక్షంగా బీజేపీ కూడా కొంత తోడ్పడిందని జగన్ నమ్ముతున్నారు. %ూశ్రీంశీ =ఘుఽ – ఽఱతీబఘ్రీఖ% : బ్రహ్మోత్సవాలకు తిరుమల శ్రీవారి ఆదాయం ఎంతంటే? ఆసరా అవసరమేనా? ఈ నేపథ్యంలోనే హస్తిన స్థాయిలో తనకు ఏదో ఒక ఆసరా అవసరమని జగన్ భావిస్తున్నట్లుంది. అందుకే ఇండియా కూటమితో చెలిమికి సిద్ధమయినట్లే కనపడుతుంది. అయితే నేరుగా పొత్తు పెట్టుకునే అవకాశం లేకపోయినా మద్దతును పరోక్షంగా ఇవ్వాలని భావిస్తున్నట్లుంది. అందుకే హర్యానా ఎన్నికల ఫలితాలపై ఈవీఎంల తీరు వల్లనే అంటూ కాంగ్రెస్ చేస్తున్న విమర్శలకు జగన్ కూడా మద్దతు తెలిపారంటున్నారు. దేశంలో మోదీ ప్రభ తగ్గి, ఇండియా కూటమి బలం పెరుగుతుండటం కూడా టోన్ ఛేంజ్ కావడానికి ఒక కారణమని వైసీపీ నేతలు చెబుతున్నారు. అయితే కాంగ్రెస్ తో నేరుగా పొత్తుకు దిగకపోయినా హస్తం పార్టీకి స్నేహ హస్తం అందించే అవకాశాలున్నాయన్నది పార్టీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. మరి ఏం జరుగుతుందో చూడాలి.

ఇద్దరివీ వేర్వేరు ఆలోచనలు.. టీడీపీలో హాట్ టాపిక్

హైదరాబాద్ పెన్ పవర్: ఇద్దరూ తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలే. ఒకరు మంత్రి, మరొకరు మాజీ ఎమ్మెల్యే.. యాక్టింగ్ ఎమ్మెల్యే. అయితేనేం ఇద్దరివీ వేర్వేరు మార్గాలు. ఒకరు కార్యకర్తల కోసం తన సొంత డబ్బులు ఖర్చు చేస్తుండగా, మరొకరు తమ నియోజకవర్గం అభివృద్ధి కోసం వ్యాపారుల నుంచి కమీషన్ అడుగుతున్నారు. దీంతో ఇది తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. అందులో ఒకరు మంత్రి మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ కాగా, మరొకరు తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్ రెడ్డి. ఇద్దరి ఆలోచనలు వేర్వేరుగా సాగుతున్నాయి. తమ గెలుపునకు సహకరించిన కార్యకర్తల కోసం ఒకరు, తన ప్రజల కోసం మరొకరు ఇలా నిజంగా చర్యలకు దిగడం విశేషంగానే చెప్పుకోవాలి.

కార్యకర్తలకు అండగా...

గత ప్రభుత్వాన్ని గద్దె దించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో టీడీపీ ప్రధాన పార్టీ. ఆ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంది. అయితే కార్యకర్తల సమిష్టి కృషితోనే గెలిచిందని చెప్పాలి. గత ప్రభుత్వానికి భయపడకుండా, ఏమాత్రం దడవకుండా పోలింగ్ కేంద్రాల వద్ద కార్యకర్తలు నిలిచారు. దీంతో పాటే ప్రజల్లో కూడా గత ప్రభుత్వంలో వ్యతిరేకత వ్యక్తం కావడంతో వైసీపీ దారుణ ఓటమి పాలయింది. దీంతో టీడీపీ పోటీ చేసిన అత్యధిక స్థానాల్లో గెలుపొందింది. అలాంటి తెలుగుదేశం పార్టీ నేతల్లో గెలిచిన తర్వాత ఆలోచనల్లో అనేక మార్పులు వచ్చాయి. గత ప్రభుత్వం చేసిన పొరపాట్లు తాము చేయకూడదని నిర్ణయించారు.

నెల్లూరు నియోజకవర్గంలో....

నెల్లూరు పట్టణ నియోజకవర్గం నుంచి మంత్రి నారాయణ గెలిచారు. అయితే అందుతున్న సమాచారం మేరకు నారాయణ తన అనుచరుల కోసం మద్యం దుకాణాల వేలంలో లైసెన్స్ ఫీజు సొంత డబ్బును ఖర్చు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. దాదాపు రెండు కోట్ల రూపాయలతో వంద టెండర్లు వేసినట్లు చెబుతున్నారు. లాటరీ విధానంలో మద్యం షాపులు వస్తే అవి పార్టీ కార్యకర్తలనే తీసుకోవాలని సూచించారంటున్నారు. వంద టెండర్లకు పైగా నెల్లూరు పట్టణ నియోజకవర్గంలో వేసినట్లు తెలిసింది. అయితే లాటరీలో ఆ దుకాణాలు వస్తే ఆదాయం కార్యకర్తలని పంచుకోవాల్సిందిగా నారాయణ చెప్పడం నిజంగా పార్టీ క్యాడర్ ను ఆదుకోవడమేనని అంటున్నారు. రాష్ట్రంలో మరే నేత, ఎమ్మెల్యే చేయలేని పని ఒక్క నారాయణ మాత్రమే కార్యకర్తల కోసం చేశారంటున్నారు.

తాడిపత్రిలో మాత్రం...

ఇక తాడిపత్రి విషయానికి వస్తే ఇక్కడ నియోజవర్గ అభివృద్ధి కోసం జేసీ ప్రభాకర్ రెడ్డి కొత్త ప్రతిపాదన తెలిపారు. ఒక వీడియోను కూడా విడుదల చేశారు. ఇసుక, మద్యం వ్యాపారులతో పాటు ఎవరు వ్యాపారం చేసినా ప్రతి మండలానికి రూపాయికి పదిహేను పైసలు చొప్పున కమీషన్ ఇవ్వాలని ఆయన కోరారు. తాను మరో పదిహేను శాతం సొంత నిధులు జమ చేసి తాడిపత్రి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు. నిజానికి తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి అయినప్పటికీ ఈయనే అన్ని వ్యవహారాలు చూసుకుంటున్నారు. కానీ జేసీ ప్రభాకర్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధికే ఆ నిధులు ఖర్చు చేస్తానని పదిహేను శాతం కమీషన్ ఇవ్వక తప్పదని జేసీ ప్రభాకర్ రెడ్డి హెచ్చరించడం ఇప్పుడు తెలుగుదేశం పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. దీంతో ఇద్దరు నేతల ఆలోచనలు వేర్వేరుగా ఉన్నాయంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ పెడుతున్నారు.

జనసేనానికి కేంద్రం గుడ్ న్యూస్.. రాజకీయ అండకోసమేనా?

హైదరాబాద్ పెన్ పవర్: దసరా పండగ నాడు ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. భారీగా నిధులను విడుదల చేసింది. పవన్ కల్యాణ్ శాఖకు నిధులను కేటాయించింది. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం ఈ నిధులను విడుదల చేసింది. స్థానిక సంస్థల అభివృద్ధికి ఈ నిధులను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈనిధులను విడుదల చేసింది. ఒకరకంగా జనసేన అధినేత పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖకు ఈ నిధులను విడుదల చేయడం కూడా విశేషం. పవన్ పై మరోసారి కేంద్ర ప్రభుత్వం ప్రేమను చూపించిందనే చెప్పుకోవాలి. పదిహేనో ఆర్థిక సంఘం కింద తొలి విడతగా ఆంధ్రప్రదేశ్ కు 593 కోట్ల రూపాయల నిధులను విడుదల చేసింది. %ూశ్రీంశీ =ఘుఽ –ూ=జ్రూ% : వైసీపీకి మాజీ ఎమ్మెల్యే గుడ్ బై గ్రామాల అభివృద్ధికి... ఈ నిధులతో పంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్‌లకు నిధులను కేటాయించాలని చెప్పింది. గ్రామాభివృద్ధి లక్ష్యంగా పవన్ కల్యాణ్ పనిచేస్తుండటంతో ఆయనకు కొంత చేయూతగా ఈ నిధులు ఉపయోగపడతాయి. గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించడానికి ఈ నిధులు దోహదపడతాయని భావిస్తున్నారు. పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ శాఖకు వెంట వెంటనే నిధులను కేటాయిస్తుండటం కూడా రాజకీయంగా చర్చనీయాంశమైంది. పవన్ కల్యాణ్ కు రాజకీయంగా అండగా నిలిచేందుకు, ప్రజల మద్దతు మరింతగా ఆయనకు పెరిగేందుకు ఈ నిధుల విడుదల ఎంతో ఉపయోగపడతాయన్న అంచనాలు వినపడుతున్నాయి. %ూశ్రీంశీ =ఘుఽ – జఘ్రుఅఽతీఖుఖుఎబ% : చంద్రబాబు సూపర్ గుడ్ న్యూస్.. ఐదు లక్షల రూపాయల వరకూ రాజకీయ ప్రయోజనమేనా? కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీ ఎలాంటి రాజకీయ ప్రయోజనం లేకుండా ఏ పని చేయదని సీనియర్ నేత ఒకరు వ్యాఖ్యానించారు. పవన్ ను చూసి వరసగా గ్రామీణాభావృద్ధి కోసం పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించి నిధులను కేటాయిస్తుందని చెబుతున్నారు. అందులో నిజానిజాలు కాసేపు పక్కన పెడితే పవన్ తో పాటు ఇది కూటమి ప్రభుత్వానికి కూడా లాభమే. ముఖ్యంగా చంద్రబాబు నాయుడుకు పెద్ద రిలీఫ్ అని చెప్పాలి. ఎందుకంటే గ్రామాల్లో అభివృద్ధి జరిగితే అది తన హయాంలో జరిగిందని చెప్పుకునే వీలుంటుంది. ఇది పవన్ ఒక్కరికే కాదని, తమ ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని రాజకీయంగా ఇది తమకు మంచిదేనని టీడీపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. వరసగా నిధులను... నిజానికి కేంద్ర ప్రభుత్వంలోని బీజేపీ పిలక ఇప్పుడు చంద్రబాబు చేతుల్లో ఉంది. ఆయన మద్దతుతోనే ఢిల్లీలో పాలన నడుస్తుంది. ఆయన ఏమాత్రం అసంతృప్తి వ్యక్తం చేసినా రాజకీయంగా బీజేపీ ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవు. అందుకే ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చినప్పటికీ నుంచి పలు అంశాల్లో కేంద్రం నుంచి రాష్ట్రానికి నిధులు కేటాయిస్తూ వస్తుంది. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి ప్రాధాన్యం దక్కిందని అంటున్నారు. అలాగే అమరావతి రాజధాని నిర్మాణం కోసం రూ.15000 కోట్లు సాయం అందించేందుకు సైతం కేంద్రం అంగీకరించడం కూడా ఇందులో భాగమే. వీటితో పాటుగా ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం సహకారం అందిస్తోంది. విశాఖ రైల్వేజోన్ శంకుస్థాపన ముహూర్తం కూడా ఖరాయింది. డిసెంబరులో శంకుస్థాపన ఉంటుంది.

ఆయుధ పూజలో గన్ పేల్చిన బీఆర్ఎస్ నాయకుడు

హైదరాబాద్ పెన్ పవర్: విజయదశమి సందర్భంగా కుటుంబసభ్యులతో కలిసి నిర్వహించిన ఆయుధ పూజలో బీఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేష్ గన్‌తో హల్ చల్ చేశారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మునిసిపాలిటీ శేరిగూడలో బీఆర్ఎస్ నాయకుడు క్యామ మల్లేష్ విజయదశమి నాడు కుటుంబసభ్యులతో కలిసి విజయదశమి నాడు తన స్వగ్రామంలో ఆయుధ పూజ నిర్వహించారు. ఆయుధ పూజ ముగిసిన అనంతరం ఆయన గన్‌ను ఆకాశం వైపు గురిపెట్టి కాల్పులు జరిపారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపుతోంది. బుల్లెట్ గురి తప్పితే పరిస్థితి ఏంటన్న విమర్శలు వస్తున్నాయి.

తెలంగాణలో రాబోయే మూడు రోజులు తేలికపాటి వర్షాలు

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో రాబోయే మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుండి 40 కి.మీ. వేగంతో ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురవచ్చని అంచనా వేసింది.ప్రధానంగా ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హనమకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం తీర్పు ఎవరికీ అనుకూలంగా లేదు.. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్ పెన్ పవర్: ఆదిలాబాద్ లో మాలల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కీలక వ్యాఖ్యలు చేశారు. మాలలు అందరూ ఐక్యంగా పని చేయాలని.. మాలల్లో ఉన్న సంఘాలన్నీ ఒక్కతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. అందరు కలిసి ఉన్నప్పుడే ఏదైనా సాధించగలమని అన్నారు. రాజకీయాల్లో రాణించాలంటే మాలల సత్తా ఏంటో చూపించాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం ఇచ్చిన తీర్పులో చాలా అంశాలు ఉన్నాయని.. తీర్పు పట్ల చాలా సంఘాలు అభ్యంతరం వ్యక్తం చేశాయని అన్నారు.సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఎవరికీ అనుకూలంగా లేదని.. ప్రశ్నించుకుంటే భవిష్యత్తులో రిజర్వేషన్లకే ప్రమాదం పొంచి ఉందని అన్నారు. ఎస్సీల పట్ల ఇంకా వివక్ష ఎందుకు ఉందో అర్థం కాదని.. ఈ వివక్ష పోవాలంటే ఎస్సీల పిల్లలంతా ఉన్నత చదువులు చదవాలని అన్నారు. ఎస్సీ కాలనీలు ఊళ్లకు చివరన ఉంటాయని.. అక్కడ రోడ్లు కానీ, డ్రైనేజీలు కానీ సక్రమంగా ఉండవని.. ఎస్సీ కాలనీల అభివృద్ధికి ఎవరూ ప్రాధాన్యత ఇవ్వడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.చెన్నూరు నియోజకవర్గంలో ఎస్సీ కాలనీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నానని.. తన సొంత నిధుల్లో 25శాతం వరకు ఎస్సీ కాలనీల అభివృద్ధికే కేటాయిస్తున్నానని స్పష్టం చేశారు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.

హైదరాబాద్ టీ20లో విధ్వంసంపై సంజూ శాంసన్ స్పందన ఇదే

తన ఆట పట్ల జట్టు సభ్యులు సంతోషంగా ఉండడం ఆనందంగా ఉందన్న సెంచరీ హీరో

ఎలా ఆడినా మద్దతిస్తామని టీమ్ నాయకత్వం చెప్పిందన్న సంజూ శాంసన్

బాగా ఆడగలననే నమ్మకంతో ఆడానని మ్యాచ్ అనంతరం వెల్లడి

హైదరాబాద్ పెన్ పవర్: ఎన్నో అవకాశాలు లభిస్తున్నా అంతర్జాతీయ క్రికెట్‌లో సరిగా రాణించలేక సతమతమవుతున్న యువ ప్లేయర్ సంజూ శాంసన్ శనివారం రాత్రి హైదరాబాద్ వేదికగా జరిగిన మూడవ టీ20 మ్యాచ్‌లో అదరగొట్టాడు. కేవలం 47 బంతుల్లోనే 111 పరుగులు బాది ఔట్ అయాడు. అతడి ఇన్నింగ్స్‌లో 8 సిక్సర్లు, 11 ఫోర్లు ఉన్నాయి. బంగ్లాదేశ్ స్పిన్నర్ రిషాద్ వేసిన ఓ ఓవర్‌లో వరుసగా 5 సిక్సర్లు బాది అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాడు. సంజూ శాంసన్ విధ్వంసంతో టీమిండియా ఏకంగా 133 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది.తన ప్రదర్శనపై మ్యాచ్ అనంతరం సంజూ శాంసన్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. తాను బాగా ఆడడంతో జట్టు సభ్యులు సంతోషంగా ఉన్నారని, అందుకే తనకు కూడా ఆనందంగా ఉందని చెప్పాడు. తాను బాగా ఆడగలనని నమ్మి ఈ ఇన్నింగ్స్‌ను ఆడానని చెప్పాడు. ఇప్పటికే చాలా మ్యాచ్‌లు ఆడి విఫలమవడంతో ఒత్తిడిలో ఉన్నానని పేర్కొన్నాడు. అయితే వైఫల్యాలను ఎలా ఎదుర్కోవాలో తనకు తెలుసునని, ఆటపై మాత్రమే దృష్టి పెట్టానని అతడు వివరించాడు. దేశం తరుపున ఆడుతున్నప్పుడు ఒత్తిడి ఉంటుందని, దానిని అదిగమించి అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలనుకున్నానని చెప్పాడు.

ఇక తనకు జట్టు నాయకత్వం సంపూర్ణ మద్దతు లభించిందని సంజూ శాంసన్ వెల్లడించాడు. తాను ఎలా ఆడినా మద్దతుగా నిలుస్తామని చెప్పారని వివరించాడు. కేవలం మాటల్లోనే కాకుండా ఆచరణలో కూడా చూపించారని అన్నాడు. గత సిరీస్‌లో తాను రెండు మ్యాచ్‌లలో డకౌట్ అయ్యానని, ఏం జరుగుతుందో ఏమోనని భయపడుతూ కేరళకు తిరిగి వెళ్లానని, అయితే తిరిగి ఇక్కడ ఉన్నానంటూ సంజూ శాంసన్ నవ్వుతూ చెప్పాడు.

కౌర్ సేనకు అగ్ని పరీక్ష: నేడు ఆస్ట్రేలియాతో భారత్ కీలక పోరు

హైదరాబాద్ పెన్ పవర్: విమెన్స్ టీ20 వరల్డ్ కప్‌లో నేడు (అక్టోబర్ 13) భారత్ అత్యంత కీలక మ్యాచ్ కు సిద్ధమవుతుంది. సెమీస్ కు రేస్ లో ముందుకెళ్లాలంటే పటిష్టమైన ఆస్ట్రేలియాపై గెలిచి తీరాల్సిందే. భారత్ ప్రస్తుతం మూడు మ్యాచ్‌లలో నాలుగు పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. నేడు ఆసీస్ తో గెలిస్తే 6 పాయింట్లతో సెమీస్ కు మరింత చేరువవుతుంది. ఒకవేళ ఈ మ్యాచ్ లో ఓడిపోయినా సెమీస్ ఆశలు సజీవంగానే ఉంటాయి. అప్పుడు న్యూజిలాండ్ తమ చివరి లీగ్ మ్యాచ్ లో పాకిస్థాన్ పై ఓడిపోవాలి.ప్రస్తుతం టోర్నీలో న్యూజిలాండ్ 3 మ్యాచ్ ల్లో 2 గెలిచి నాలుగు పాయింట్లతో మూడో స్థానంలో ఉంది. కివీస్ జోరును చూస్తుంటే పాక్ గెలవడం కష్టంగానే కనిపిస్తుంది. మరోవైపు ఆస్ట్రేలియా ఆడిన మూడు మ్యాచ్ ల్లో గెలిచి దాదాపు సెమీస్ బెర్త్ ఖాయం చేసుకుంది. నెట్ రన్ రేట్ కూడా ఎక్కువగా ఉండడంతో నేడు భారత్ తో జరిగే మ్యాచ్ లో భారీ తేడాతో ఓడిపోకుండా ఉంటే సెమీస్ కు చేరుతుంది. న్యూజి లాండ్ కంటే టీమిండియాకు రన్ రేట్ ఎక్కువ ఉండడంతో ఈ మ్యాచ్ లో గెలిస్తే సెమీస్ కు వెళ్లే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఈ మ్యాచ్ లో ఆసీస్ స్టార్ ప్లేయర్లు కెప్టెన్ అలిస్సా హీలీ, ఫాస్ట్ బౌలర్ టేలా వ్లెమింక్ గాయాల కారణంగా ఈ మ్యాచ్ లో ఆడడం లేదు. హీలే గాయపడడంతో ఆమె స్థానంలో మూనీ కెప్టెన్సీ చేసే అవకాశముంది. దీంతో ఈ మ్యాచ్ లో భారత్ విజయం సాధించి సెమీస్ కు వెళ్లేందుకు చక్కని అవకాశం కుదిరింది. షార్జా వేదిక జరగనున్న ఈ మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

పాక్ క్రికెట్‌లో సంచలనం.. టెస్ట్ జట్టు నుంచి బాబర్, అఫ్రిది ఔట్

హైదరాబాద్ పెన్ పవర్: వరుస ఓటముల నేపథ్యంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకుంది. ఇంగ్లాండ్ తో జరగబోయే చివరి రెండు టెస్టులకు స్టార్ ఆటగాళ్లకు ఉద్వాసన పలికింది. ఆదివారం (అక్టోబర్ 13) ప్రకటించిన జట్టులో మాజీ కెప్టెన్ బాబర్ అజామ్, షాహీన్ షా ఆఫ్రిది లపై వేటు వేసింది. కొన్నేళ్లుగా వీరిద్దరూ ఘోరంగా విఫలమవుతున్నారు. బాబర్ గత చివరి 17 ఇన్నింగ్స్ ల్లో ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేకపోయాడు. అఫ్రిది వికెట్ల సంగతి పక్కన పెడితే బౌలింగ్ లో ధారాళంగా పరుగులు సమర్పించుకుంటున్నాడు. నసీమ్ షా, అబ్రార్ అహ్మద్, సర్ఫరాజ్ అహ్మద్‌లకు సైతం చోటు దక్కలేదు. హసీబుల్లా, మెహ్రాన్ ముంతాజ్, కమ్రాన్ గులామ్, మహమ్మద్ అలీ, సాజిద్ ఖాన్. నోమన్ అలీ, జాహిద్ మెహమూద్‌లకు టెస్ట్ జట్టులో చోటు దక్కింది. షాన్ మసూద్ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టిన తర్వాత వరుసగా ఆరు టెస్టుల్లో ఓడిపోయింది. అయినప్పటికీ అతడిని కెప్టెన్ గా కొనసాగిస్తున్నారు. అక్టోబర్ 15 నుంచి 19 వరకు ముల్తాన్ లో రెండో టెస్ట్.. అక్టోబర్ 24 నుంచి 28 వరకు రావల్పిండిలో మూడో టెస్ట్ జరుగుతుంది.

ఇంగ్లాండ్ తో రెండు, మూడు టెస్టులకు పాకిస్థాన్ జట్టు:

షాన్ మసూద్ (కెప్టెన్), సౌద్ షకీల్ (వైస్ కెప్టెన్), అమీర్ జమాల్, అబ్దుల్లా షఫీక్, హసీబుల్లా (వికెట్-కీపర్), కమ్రాన్ గులామ్, మెహ్రాన్ ముంతాజ్, మీర్ హమ్జా, మహ్మద్ అలీ, మహ్మద్ హురైరా, మహ్మద్ రిజ్వాన్ (వికెట్ కీపర్), నోమన్ అలీ, సైమ్ అయూబ్, సాజిద్ ఖాన్, సల్మాన్ అలీ అఘా, జాహిద్ మెహమూద్

మృణాల్ ఠాకూర్ యొక్క తాజా ఫ్యాషన్ ఎంపిక

బ్లాక్ చీరలో మెరిసిన అందాల చౌదరి



హైదరాబాద్ పెన్ పవర్: తెలుగు ప్రేక్షకులకు మీనాక్షి చౌదరి గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. టాలీవుడ్‌లో అడుగు పెట్టిన తక్కువ సమయంలోనే ఏకంగా సూపర్ స్టార్ మహేష్ బాబు వంటి పెద్ద హీరోతో కలిసి నటించే అవకాశం దక్కించుకుంది. అంతే కాకుండా కోలీవుడ్ సూపర్ స్టార్ తో రొమాన్స్ చేసిన అరుదైన ఘనత సైతం దక్కించుకుంది. కోలీవుడ్, టాలీవుడ్ సినిమాలతో బిజీ బిజీగా ఉన్న ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి సోషల్ మీడియాలో రెగ్యులర్ గా షేర్ చేసే అందాల ఫోటో షూట్స్ వైరల్ అవుతూనే ఉంటాయి. తాజాగా మరోసారి చీర కట్టు ఫోటోలతో కుర్రకారుకు మీనాక్షి మతి పోగొడుతుంది. 2018 ఫెమినా మిస్ ఇండియా పోటీల్లో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించి అందాల కిరీటంను సొంతం చేసుకుంది. మిస్ ఇండియాగా నిలిచిన మీనాక్షి చౌదరి ఇండస్ట్రీలో అడుగు పెట్టి మెల్లమెల్లగా సినిమాలు చేస్తూ వస్తోంది. తెలుగులో ఈ అమ్మడు 2021లో ఇచ్చట వాహనములు నిలుపరాదు అనే సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచిన మీనాక్షి చౌదరికి మాత్రం నటిగా మంచి గుర్తింపు దక్కింది. తన అందంతో ఎంతో మంది ఫిల్మ్ మేకర్స్ దృష్టిని ఆకర్షించింది. ఆ సమయంలోనే త్రివిక్రమ్ తో ప్రశంసలు అందుకుని తప్పకుండా ఆఫర్ ఇస్తాను అనే హామీని తీసుకుంది. %ూశ్రీంశీ =ఘుఽ% - డిసెంబర్ నుంచి బరిలోకి..ఇదేం స్పీడ్! కేవలం తెలుగు సినిమాలకు పరిమితం కాకుండా ఇతర భాషల్లోనూ సినిమాలు చేస్తూ కెరీర్‌లో ముందుకు వెళ్తున్న ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన బ్లాక్ చీర కట్టు ఫోటోలు నెటిజన్స్ చూపు తిప్పనివ్వడం లేదు. రెగ్యులర్‌గా మోడ్రన్ డ్రెస్‌ల్లో కనిపించి కన్నుల విందు చేసిన మీనాక్షి చౌదరి ఈసారి చీర కట్టులో కనిపించడం ద్వారా మరింత అందంగా కనిపించింది. మీనాక్షి ని చూడ్డానికి రెండు కళ్లూ చాలడం లేదు అంటూ పలువురు నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఫోటోలు లైక్ చేసి షేర్ చేస్తూ ఉన్నారు. %ూశ్రీంశీ =ఘుఽ% - బిచ్చగాడిగా కనిపించి షాక్ ఇచ్చిన హీరో..! మీనాక్షి చౌదరి తాజాగా విజయ్ తో నటించిన దిగోట్ సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. దాంతో కోలీవుడ్‌లో ఈమెకు మరిన్ని ఆఫర్లు వస్తున్నాయని తెలుస్తోంది. ముందు ముందు తమిళనాట ఈమె స్టార్ హీరోలతో పాటు, టాలీవుడ్‌లో స్టార్ హీరోలతో వరుసగా సినిమాలు చేయడం ఖాయం. చిన్న సినిమాలతో ఇండస్ట్రీలో అడుగు పెట్టి స్టార్ హీరోలకు జోడీగా నటించడం అనేది చాలా అరుదుగా జరుగుతూ ఉంటుంది. మీనాక్షి చౌదరి విషయంలో అదే జరగబోతుంది అనే అభిప్రాయంను ఆమె ఫ్యాన్స్ తో పాటు సినీ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు.

షామా సికిందర్ స్టైల్ మిమ్మల్ని మరిన్నింటి కోసం తిరిగి వచ్చేలా చేస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com